


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:281 గురువారం 4-12-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## కేవీ, సైనిక్, నవోదయ స్కూళ్ల తరహాలో

# ఈఎంఆర్ఎస్ ల అభివృద్ధి

**- గిరిజన చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలి**
**- లాంఛనంగా మొదలైన ఉద్భవ్-2025 ఉత్సవాలు**
**- ప్రారంభించిన కేంద్రమంత్రి జువల్ ఓరమ్**
**- ఉద్భవ్-2025 వేడుక కాదు..గొప్ప మార్పుకు వేదిక : ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి**
**- తెలుగులో పలకరించి, ప్రసంగించిన నేస్ట్ కమిషనర్ అజిత్ కుమార్ శ్రీవాత్సవ**
**- ఉద్భవ్-2025ను నిర్వహిస్తున్నందుకు గర్విస్తున్నాం :గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్**

**అమరావతి, డిసెంబర్ 3 (లక్ష్యం ప్రతినిధి) :** గిరిజన విద్యార్థులు చదువు మాత్రమే కాకుండా సంస్కృతి, సంప్రదాయాలు కూడా నేర్చుకోవాలని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్ వెల్లడించారు. ఈఎంఆర్ఎస్ బాలబాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. అమరావతిలోని కేఎల్ యూనివర్శిటీ వేదికగా ఉద్భవ్-2025 వేడుకలను కేంద్రమంత్రి తొలిరోజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులకు హిందీ, ఇంగ్లీష్, ప్రాంతీయ భాష కూడా ముఖ్యమే అన్నారు. గిరిజన వ్యవహారాల శాఖకు వాజ్ పేయి హయాంలో నామకరణం జరిగిందని ప్రస్తావించారు. గత ఐదేళ్లు జరిగిన గిరిజన సంస్కృతి ఉత్సవాల సమయంలోనూ తానే కేంద్రమంత్రిగా ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జవహర్ లాల్ నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్ల తరహాలోనే ఈఎంఆర్ఎస్ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని కేంద్రమంత్రి ఓరమ్ స్పష్టం చేశారు. క్రీడల్లో కూడా గిరిజన విద్యార్థులు మెరుస్తున్నారన్నారు. ఉద్భవ్ అంటే హృదయాంతరాల నుంచి బయటకి తీయడం అనే అర్థం అన్నారు. అందుకే ఈ ఉత్సవాలకు ఆ పేరు పెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంతో కష్టపడి ఉత్సవాలలో లోటుపాట్లు లేకుండా నిర్వహిస్తోన్న ఏపీ ప్రభుత్వం, గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్ లను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా 6వ జాతీయ ఈఎంఆర్ఎస్ సంస్కృతి, సాహిత్య, కళా ఉత్సవాన్ని జువల్ ఓరమ్ ఆవిష్కరించారు. అనంతరం కేంద్రమంత్రి జువల్ ఓరమ్ ని రాష్ట్రమంత్రి గుమ్మిడి సంధ్యారాణి సన్మానించారు. కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ఆయనకు బహూకరించారు. అంతకుముందు ముఖ్య అతిథిగా వచ్చిన కేంద్ర మంత్రి ఓరమ్ ను ఈఎంఆర్ఎస్ విద్యార్థులు గిరిజన సంప్రదాయ నృత్యాల నడుమ స్వాగతం పలికారు. అనంతరం ఆయన సభా ప్రాంగణం వద్ద గిరిజన సంప్రదాయాలు



ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. బొమ్మలను పరిశీలించారు. విల్లును పట్టుకుని బాణాన్ని ఆకాశానికి ఎక్కుపెట్టి కేంద్రమంత్రి ఓరమ్ సందడి చేశారు. అక్కడే ఏర్పాటైన గిరిజనుల ఉత్పత్తిగా అంతర్జాతీయ ఖ్యాతి పొందిన అరకు కాఫీ స్టాల్ ను సందర్శించారు. దాంతో పాటు గిరిజనుల ఉత్పత్తి అయిన తేనే బాటిళ్లను పరిశీలించారు.

**ఉద్భవ్-2025 వేడుక కాదు..గొప్ప మార్పుకు వేదిక : రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి**

ఉద్భవ్-2025 అంటే వేడుక కాదు..గొప్ప మార్పుకు వేదిక అని ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి వెల్లడించారు. చిన్నారులలోని ప్రతిభ, సృజనాత్మకతను బయటకి తీసి విశ్వాసం నింపాలనేదే లక్ష్యమన్నారు. కొత్త పరిచయాలు, కొత్త సంప్రదాయాలను తెలుసుకునే అవకాశం ఈ ఉత్సవం వల్ల సాధ్యపడుతుందన్నారు. 405 ఈఎంఆర్ఎస్ స్కూళ్ల నుంచి 1647 మంది తరలివచ్చారని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఇంత పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొనే వేదిక ఏపీ కావడం సంతోషకరమన్నారు. 110 మంది ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధికోసం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఉద్భవ్ -2025 వేదికగా మంత్రి సంధ్యారాణి వెల్లడించారు. వెనుకబడిన వర్గాలకు సీఎం నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. గిరిజన చిన్నారులు కూడా డాక్టర్లు, ఇంజినీర్లు, టీచర్ల వంటి గొప్ప చదువు చదవడమే కాకుండా మంచి పౌరులుగా నిలవాలన్నారు. గెలుపు ముఖ్యమే..కానీ ఓటమికి మాత్రం భయపడకూడదంటూ ప్రసంగంతో స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీలోని గిరిజన బిడ్డల చదువు, పాఠశాల వసతులకు మరిన్ని నిధులివ్వాలని కేంద్రమంత్రి ఓరమ్ కు విన్నవించారు. గిరిజనులుండే రిమోట్ ఏరియాలో రోడ్డు నిర్మాణం, అనుసంధానానికి ప్రాధాన్యమివ్వాలని కోరారు. ఏపీకి మరిన్ని ఈఎంఆర్ఎస్ స్కూళ్లను మంజూరు చేయాలన్నారు.తెలుగులో పలకరించి, ప్రసంగించి నేస్ట్ కమిషనర్ అజిత్ కుమార్ శ్రీవాత్సవ ఆశ్చర్య పరిచారు. నేస్ట్ ఆధ్వర్యంలో కళా ఉత్సవాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యంతో ఈ వేడుకలు మరింత ప్రతిధ్వనిస్తాయన్నారు. 2019లో గిరిజన సంప్రదాయానికి తగిన గుర్తింపు దక్కిందన్నారు. గతంలో కన్నా ఎక్కువ కేటగిరీల్లో పోటీలు జరుగుతున్నాయన్నారు. గతంలో లేని విధంగా ఉద్భవ్-2025ను నిర్వహిస్తున్నందుకు ఏపీ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బాగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కృషి చేసిన గౌతమి,ఐఏఎస్ కు అభినందనలు తెలియజేశారు.

**ఉద్భవ్-2025ను నిర్వహిస్తున్నందుకు గర్విస్తున్నాం : గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్**

28 లక్షల మంది గిరిజనులున్న ఏపీలో ఉద్భవ్ -2025కు ఆతిథ్యవో ఇస్తున్నందుకు గర్వపడుతున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్ పేర్కొన్నారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వల్ల మనలోని వైవిధ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 740 ఈఎంఆర్ఎస్ లు ఉన్నాయన్నారు.

### ఆంధ్రప్రదేశ్ రాజ్ భవన్ పేరు

## ఆంధ్రప్రదేశ్ 'లోక్ భవన్' గా మార్పు

అమరావతి, డిసెంబర్ 3 (లక్ష్యం ప్రతినిధి) : భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ నుండి అందిన సమాచారం ప్రకారం, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ 'రాజ్ భవన్, ఆంధ్రప్రదేశ్' పేరును 'లోక్ భవన్, ఆంధ్రప్రదేశ్' గా మార్చడానికి ఆమోదం తెలిపారు. ఈ మేరకు గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంత రాము బుధవారం నోటిఫికేషన్ జారీ చేశారు.

## సొంత ఖర్చుతో నియోజకవర్గంలో 40 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసి

# రైతులకు ఉచితంగా పంట ఇస్తా

**- లాభ దాయకంగా ఉండే పంట వేసి.. యాంత్రీకరణ వ్యవసాయంతో లాభం**

**నూజివీడు/ఆగిరపల్లి/డిసెంబర్ 3 (లక్ష్యం ప్రతినిధి):** నూజివీడు నియోజకవర్గం ఆగిరపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం గ్రామంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తొలుత ప్రకృతి వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రదర్శించి వివరాలు అడిగి తెలుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గత వ్యవసాయానికి నేటి వ్యవసాయానికి చాలా తేడా ఉందని రైతులు లాభసాటి పంటను వేయాలని అన్నారు. ప్రస్తుతం కాలంలో కూలీల కొరత ఎక్కువగా ఉన్నందున యాంత్రిక శక్తి ఉపయోగించుకోవాలని కోరారు. రైతులకు రోటవేటర్, డ్రోన్, ట్రాక్టర్లు, ఇలా పలు వ్యవసాయ పనిముట్లు ప్రభుత్వం రాయితీ పై అందిస్తుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే నీటిని సద్వినియోగం చేసుకోవాలని డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేస్తే నీటి వినియోగం తగ్గి లాభసాటిగా ఉంటుందన్నారు. డిమాండ్ ఉన్న పంటలు వేయాలని ఉదా:వరి తగ్గించి ఫామాయిల్,కోకో, మొక్కజొన్న,ఇలా వాణిజ్య పంటలు సాగుచేస్తే వ్యవసాయం లాభ సాటిగా ఉంటుందన్నారు. అంతర్ పంట కూడా వేస్తే రైతు లాభాలు గడించ వచ్చున్నారు.రైతుల అవగహన సదస్సులో పాల్గొని వ్యవసాయ సాగులో మెలుకవలు తెలుసుకోవాలని అన్నారు.గత ప్రభుత్వం రైతుకు 1



రూ.కూడా ఇవ్వకుండా వ్యవసాయాన్ని తుంగలో తొక్కిందని కూటమి ప్రభుత్వం ధాన్యం కొన్న 24 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బు జమ చేస్తుందన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ ఋణాలు 1 రూ.కూడా ఇవ్వలేదని కూటమి ప్రభుత్వం డ్రోన్లు,రోటవేటర్లు, ఇలా పలు వ్యవసాయ యంత్రాలు పనిముట్లు 50 శాతం 90 శాతం సబ్సిడీ తో కూటమి ప్రభుత్వం ఋణాలు అందిస్తుందన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనుభవం ఉన్న శాస్త్ర వేత్తలు పరిశోధించిన తరువాత మాత్రమే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని రైతులు అర్థం చేసుకొని ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం, మరియు ఆధునిక వ్యవసాయం అలవాటు చేసుకోవాలని కోరారు. అన్న దాత సుఖీభవ ద్వారా రూ.20 అందిస్తున్నామని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మామిడి రైతులకు పేను సమస్య ఎక్కువగా ఉన్నందున 4 నెలల ముందుగానే

## ప్రతి ఇంటికీ తాగునీరు

### - ప్రతీ పంటకు సాగు నీరు లక్ష్యం

### -ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి





**అద్దంకి లక్ష్యం ప్రతినిధి,**

గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు అన్న మహాత్మా గాంధీ మాటలను ఆదర్శంగా తీసుకుని అద్దంకి నియోజకవర్గ పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలంలోని ముంపు గ్రామమైన యర్రబాలెం గ్రామంలో బుధవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. నియోజకవర్గంలో చేపట్టిన పనుల పురోగతి పై మంత్రి గొట్టిపాటి వారితో చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన చివరి లబ్ధిదారునికి కూడా సంక్షేమ ఫలాలు అందాలనే ధ్యేయంతో ముందుకు వెళ్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారులు కూడా అదే స్ఫూర్తితో అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలని పేర్కొన్నారు. ఆర్.డబ్ల్యూ.ఎస్ కింద రూ.57.50 లక్షలతో ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించే పనులు ప్రారంభించామని అధికారులు మంత్రి గొట్టిపాటికి వివరించారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని మంత్రి సూచించారు. అద్దంకి నియోజకవర్గాన్ని దేశంలోనే రోల్ మోడల్ గా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలూ చేపడుతున్నామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు.

## వ్యవసాయం లాభసాటికి

# పంచసూత్రాలు



**- ఆహార అలవాట్లకు అనుగుణంగా సాగు పద్ధతులు ఉండాలి**
**- వ్యవసాయ అనుబంధ రంగాలపైనా రైతన్నలు దృష్టి పెట్టాలి**
**- అంతర పంటలతో అధిక ఆదాయం**
**- విద్యుత్ ఛార్జీలు పెంచబోం**
**- గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు...ఖజానా ఖాళీ చేశారు**
**- రైతన్నా..మీకోసం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**
**- అంతరపంటల పరిశీలన, మేలు సాగు విధానాలు పాటిస్తున్న రైతులకు సీఎం సన్మానం**

**నల్లజర్ల నుండి లక్ష్యం ప్రతినిధి, డిసెంబర్ 3:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పంచసూత్ర ప్రణాళికతో ముందుకు వెళు తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పంచసూత్రాలపై అవగాహన కల్పించేందుకే రైతన్నా... మీకోసం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో రైతన్నా...మీ కోసం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. వ్యవసాయ యాక్షన్ ప్లాన్ పై చర్చించారు. అంతకముందు అక్కడి రైతులు సాగు చేస్తున్న అంతర్ పంటలను పరిశీలించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'వ్యవసాయమే మన బలం. రాష్ట్రంలో 62 శాతం మంది వ్యవసాయ, అనుబంధ రంగాలపైన ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే సాగును లాభసాటి చేసేందుకు మొదటి రోజు నుంచి ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలి**

మనది వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. వ్యవసాయం లాభసాటిగా మారాలి. రైతుకు గిట్టుబాటు ధర రావాలి. తెలంగాణలో 60 శాతం సర్వీస్ సెక్టార్ ఉంది. అక్కడ వ్యవసాయంలో వచ్చే ఆదాయం 14 శాతంగా ఉంది. వ్యవసాయం, అనుబంధ రంగాలు మన రాష్ట్ర %+ూణూ% లో 34 శాతం వాటా కలిగి ఉన్నాయి. రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపైనా దృష్టి పెట్టాలి. అలాగే భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదు. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారలో కలుపుతాం. పెన్నాకూ తీసుకెళతాం. ఈ ఏడాది 7 వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి పోయింది. కృష్ణా నుంచి 1500 టీఎంసీల నీరు సముద్రంలోకి పోయింది. ఇందులో 200 టీఎంసీల నీరు మనం వాడుకోగలిగితే కరువు అన్నమాటే వినపడదని సీఎం అన్నారు.

**కృష్ణా-గోదావరి అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీళ్లు**

భూమినే జలాశయంగా చేసి భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదు. పోలవరం రైట్ కెనాల్ నుంచి నీరు ఇస్తే ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయి.

# సిఎస్ ను కలిసిన

## ఎపి అంధుల క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధి బృందం

**అమరావతి, డిసెంబర్ 3 (లక్ష్యం ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ అంధుల క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ను కలిసింది. ఇటీవల అంధ మహిళల ప్రపంచ క్రికెట్ కప్ గెలుగుకున్నఈబృందం టీమ్ కెప్టెన్ దీపిక మరియు టీం సభ్యురాలు కరుణ కుమారి నేతృత్వంలో సిఎస్ ను మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా అంధుల క్రికెట్ టీమ్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన అంధులైన క్రికెటర్లకు ప్రభుత్వం



నుండి తగిన సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.

## వైసీపీ నేతల భూ కబ్జాపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

**- వైసీపీ నాయకుల మద్దతుతో స్మశాన భూమి ఆక్రమణ**
**-సర్వే చేసిన భూమి వెబ్‌ల్యాండ్‌లో గల్లంతు.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి**
**-అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**
**-మాజీ మంత్రి, టీడీపీ జనరల్ సెక్రటరీ దేవినేని ఉమా మహేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్**

**అమరావతి, డిసెంబర్ 3 (లక్ష్యం ప్రతినిధి) :** అన్నమయ్య జిల్లా సంబేపల్లికి చెందిన సుబ్బరాజు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. 1997వ సంవత్సరంలో ఈనాడు విలేకరుగా పనిచేశాను. అయితే అప్పటి ప్రభుత్వంలో తమకు సంబేపల్లి గ్రామంలో ప్లాట్ నెంబర్ 81, బ్లాక్ నెంబర్ 100లో 3 సెంట్ల స్థలం ఇచ్చారు. అయితే గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు ఆ స్థలాన్ని ఆక్రమించుకున్నారు. ఈ విషయంపై ప్రశ్నించగా బెదిరింపులకు గురిచేస్తున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు మాజీ మంత్రి, టీడీపీ జనరల్ సెక్రటరీ దేవినేని ఉమా మహేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ లకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. సత్యసాయి జిల్లా పరిగి మండలం వన్నంపల్లి గ్రామానికి చెందిన రామంజనేయ రెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 183 చెరువు పోరంబోకు వద్ద ఉన్న స్మశాన భూమి విషయమై గ్రామ తమహసీల్దార్ కి అర్జీ





ఇవ్వగా కార్యాలయం %=.జ చీశీ%:280/8/2024 ద్వారా స్మశానం అదే ప్రదేశంలో ఉన్నట్లు గుర్తించి స్కెచ్ విడుదల చేశారు. గ్రామస్తులు స్వయంగా రూ. 25,000 ఖర్చు చేసి చెట్లను తొలగించి శుభ్రపరిచారు. తహశీల్దార్ పరిశీలన తర్వాత స్మశానాన్ని జయమ్మ కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తి ఆక్రమించాడు. వీరికి స్థానిక వైసీపీ నాయకుల మద్దతు ఉంది. దాంతో పాటు తహసీల్దార్ కూడా ప్రజలకు సహకరించకుండా అక్రమదారుల వైపు నిలుస్తున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని స్మశాన భూమిని రక్షించాలని

# సిఎస్ ను కలిసిన

## ఎపి అంధుల క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధి బృందం





(మొదటిపేజీ తరువాయి )

సిఎస్ ను కలిసిన వారిలో ఎపి క్రికెట్ బ్లైండ్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్న శరత్‌బాబు, కార్యదర్శి జి.రవీందర్,కోచ్ మరియు ట్రైజరర్ అయిన అర్జున్ అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి, టి20 ప్రపంచ కప్ బ్లైండ్ క్రికెట్ ఇండియా కెప్టెన్ దీపిక టిసి, టి20 ప్రపంచ కప్ బ్లైండ్ క్రికెట్ స్టార్ ప్లేయర్ కరుణ కుమారి, టీం ఇండియా మేనేజర్ శికా శెట్టి, బోర్డు మేనేజర్ కె.కీర్తన, మెడికల్ హెడ్ డాక్టర్ జింకా లక్ష్మీ ప్రసన్న, లక్ష్మీ నారాయణ్ కుర్రా బెంగళూరు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతల భూ కబ్జాపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు



**(మొదటిపేజీ తరువాయి )** కోరాడు.కృష్ణా జిల్లా పెనమలూరు మండలం చోడవరం గ్రామానికి చెందిన శ్రీనివాసరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నం. 411-7 %-% 0.42 సెంట్లు, అలాగే ఆవుల జగదీష్ బాబు ఖాతా నం. 177, సర్వే నం. 411-8 %-% 0.47 సెంట్లు భూమి కలదు. ఈ భూమి రెవెన్యూ రికార్డుల్లో పూర్వంలో వెబ్‌ల్యాండ్‌లో నమోదు అయి, రైతులకు పట్టాదారు పాసుబుక్లు కూడా జారీ అయ్యాయి. ఇటీవల అధికారులు సర్వే చేసి భూములు యథావిధిగా ఉన్నట్లు ఎండార్స్‌మెంట్ కూడా జారీ చేశారు. అయితే సర్వే అనంతరం ఈ రెండు సర్వే నంబర్లు 411-7, 411-8 వెబ్‌ల్యాండ్ పోర్టల్‌లో కనిపించడంలేదు. తద్వారా అడంగల్, 1బీ రావడం లేదు. కావునా తమయందు దయవుంచి తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం మండగండి గ్రామానికి చెందిన సత్య సూర్యకుమారి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 2021లో యండగండి, పామరు గ్రామాలకు ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థిగా గెలిచాను. తమ గ్రామంలో గృహం నిర్మించుకోవడానికి పత్తిపాటి శ్రీహరి దగ్గర 60 వేలు అప్పుగా తీసుకోని అతనికి ఇళ్లు తనఖా రాసి ఇచ్చాం. కోర్టు తీర్పు ప్రకారం రూ.1,80,000 డబ్బు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ అప్పుదారైన పాత్తిపాటి శ్రీహరి డబ్బు స్వీకరించకుండా ఇంటిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం గట్టు గ్రామానికి చెందిన రెడ్డెప్ప గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామం సర్వే నం. 1117లో గల మొత్తం 4.53 సెంట్ల భూమి ఉంది. అందులో య. 1.55 సెంట్లు పొరంబోకు భూమిని సుమారు 50 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాం. గతంలో ప్రభుత్వంలో ఆ భూమిని సాగు చేయకుండా అడ్డుకున్నారు. తమ భూమికి సంబంధించిన ఆధారాలతో కోర్టు వెళ్లాగా.. అప్పటి నుంచి సాగు చేసుకోమని చెప్పారు. మరళ ఇప్పుడు కొంతమంది వైసీపీ కోవర్టులు కలెక్టర్ కి అర్జీ ఇచ్చి తమను భూమిలోకి వెళ్లకుండా చేస్తున్నారు. కావునా తమయందు దయవుంచి తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.వైఎస్ఆర్ కడప జిల్లా గోపవరం మండలం రాచాయపేట గ్రామానికి చెందిన వెంకటయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నం. 356/6లో ఉన్న 2.75 సెంట్లు భూమి ఉంది. దానికి ప్రభుత్వం 1987లో పట్టా జారీ చేసింది. తమ అన్నయ్య నరసింహులుకు పడమర దిశలో 6.00 సెంట్లు భూమి ఉంది. అన్నయ్య జీవించి ఉన్నంతకాలం దారిని అనుమతించగా ఆయన మరణానంతరం కుటుంబ సభ్యులు ముళ్లకంచె వేసి దారిని పూర్తిగా మూసివేశారు. మెడమల సుబ్బమ్మ, మెడమల శ్రీహరి, మెడమల వీరాంజనేయులు, అలాగే ఉత్తరాన ఉన్న కోటపాటి ఆదిలక్ష్మమ్మ దారిని పూర్తిగా అడ్డగించి బెదిరింపులకు పాల్పడుతున్నారు. అంతటితో ఆగకుండా తప్పుడు కేసులు పెడుతున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన షణ్ముఖవర్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 192/1 స్థలం ఉంది. అందులో ఉన్న రేకుల షెడ్డును పడవేసి స్థలాన్ని కబ్జా చేశారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# కేవీ, సైనిక్, నవోదయ స్కూళ్ల తరహాలో

# ఈఎంఆర్ఎస్ ల అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి )

440 ఈఎంఆర్ఎస్ భవనాలను కేంద్రం నిర్మిస్తోందన్నారు. రాష్ట్రాలవారీగా గిరిజనుల జీవన వైవిధ్యం, సంస్కృతిని దేశవ్యాప్తంగా తెలిపే వేదికగా ఉద్భవ్-2025 మారుతుందన్నారు. ఇటువంటి ఉత్సవాలలో సినీ ప్రముఖులను కూడా భాగస్వామ్యం చేస్తే మరింత బాగుంటుందన్నారు. 20 ప్రత్యేక బృందాలను నియమించి పోటీలకు తగిన వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే పోటీలకు తగ్గ భోజన, వసతి సదుపాయాలు సిద్ధంగా ఉందన్నారు. కేఎల్ యూనివర్శిటీలో 2 థియేటర్లు, 3 సెమినార్ హాల్స్, 10 తరగతి గదులు, ఓపెన్ ఎయిర్ థియేటర్, పెద్ద సెమినార్ హాల్ లలో వివిధ కేటగిరీలకు పోటీలు నిర్వహిస్తామన్నారు. గ్రూప్ ఈవెంట్లు, స్టోరీ టెల్లింగ్, క్రియేటివ్ రైటింగ్ పోటీలు కూడా జరగనున్నాయన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. నెస్ట్స్ ఆధ్వర్యంలో 36 బృందాలను సంసిద్ధం చేసినట్లు స్పష్టం చేశారు. క్లినిక్, అంబులెన్స్ వంటి అత్యవసర సదుపాయాలు కల్పించామన్నారు. చిన్నారుల రక్షణ, రవాణాకు లోటు రాకుండా పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవాలను ఏ ఇబ్బంది రాకుండా నిర్వహించేందుకు రాష్ట్రమంత్రి సంధ్యారాణి నిరంతరం సమీక్షించారన్నారు.

అతిథుల ప్రసంగాల అనంతరం కేంద్రమంత్రి జువల్ ఓరమ్, రాష్ట్ర మంత్రి సంధ్యారాణి, మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ హసన్ బాష , నెస్ట్స్ కమిషనర్ అజిత్ కుమార్ శ్రీవాత్సవ, తదితరులను సన్మానించారు. కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశుని విగ్రహాలను వారికి జ్ఞాపికలుగా బహూకరించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలనతో ఉద్భవ్ ఉత్సవాలను ముఖ్య అతిథి కేంద్ర మంత్రి ఓరమ్, రాష్ట్ర మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు. ప్రార్థన గీతంతో పాటు మారేడుమిల్లి ఈఎంఆర్ఎస్ బాలికల ప్రారంభ గీతం ప్రత్యేకార్షణగా నిలిచింది. వేదికపై సంప్రదాయ థింసా సంగీత, నృత్య ప్రదర్శనతో అరకువ్యాలీ ఈఎంఆర్ఎస్ బాలబాలికలు ప్రశంసలు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ చైర్మన్, పిల్లి మాణిక్య రావు, మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ హసన్ బాషా, టీడీపీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ దారు నాయక్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్, నెస్ట్స్ కమిషనర్ అజిత్ కుమార్ శ్రీవాత్సవ, ఏపీ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి, గురుకులం కార్యదర్శి ఎం.గౌతమి, నెస్ట్స్ జాయింట్ కమీషనర్ బిపిన్ చంద్ర రటూరీ, కేఎల్ డీమ్డ్ యూనివర్శిటీ డీన్, ప్రొఫెసర్ జీపీఎస్ వర్మ తదితరులు పాల్గొన్నారు.









# సొంత ఖర్చుతో నియోజకవర్గంలో

### 40 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసి

# రైతులకు ఉచితంగా పంట ఇస్తా

(మొదటిపేజీ తరువాయి )

ఖరీఫ్ లో మునుపెన్నడూ లేని విదంగా నియోజకవర్గ పరిధిలోని చెరువుల అన్నీ నీటితో నింపామని దానితో రైతులంతా ఆనందంగా పంటలు విత్తారని తెలిపారు. గత 18 నెలల కాలంలో సుమారు.200 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసానని ఆర్%డ%బి సి, సి, రోడ్లు చెరువుల మరమ్మత్తులు, ప్రభుత్వ భవనాలు నిర్మాణం ఇలా కూటమి ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. త్వరలో చింతలపూడి కాలువ పనులు పూర్తి చేసి నియోజక వర్గాన్ని శస్య శ్యామలంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి అభివృద్ధి చేస్తుందని మొన్న జరిగిన విశాఖ %జ × ×% సదస్సులో సుమారు. రూ.13.50.లక్షల కోట్ల ఒప్పందం జరిగిందని వాటిలో సుమారు.రూ.50 కోట్లు ఫుడ్ ప్రోసెసింగ్ పరిశ్రమలకే ప్రభుత్వం నిధులు కేటాయించిదని తద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగ ఉపాది అవకాసాల లభిస్తాయన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే బహుళ జాతి సంస్థలు రూ.9లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టాయని తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగి రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు నీరందించాలాని.ప్రతీ గింజ ప్రభుత్వం కొనాలని అధికారులకు ఆదేశించిన మంత్రి. భూగర్భ జలాలు పెరిగే విదంగా ఇంకుడు గుంటలు, చెరువులు నింపాలని రైతులకు అధికారులు చూసించారు.అటు రైతులు ఇటు అధికారులు సమన్వయంతో అవగహన తో వ్యవసాయం చేస్తే లాభాలు గడించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, బి, వినూత్న, అగ్రికల్టర్, జే, డి, %ూఎ%, అబీబ్ భాష, తహశీల్దార్ ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, వేణు, రఘు, వేంకటేశ్వరరావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# వ్యవసాయం లాభసాటికి పంచసూత్రాలు



**(మొదటిపేజీ తరువాయి )**

రాష్ట్రమంతటా డిసెంబర్ 1 నాటికి 6.8 మీటర్ల భూగర్భ జలాలు రాగా తూర్పుగోదావరి జిల్లాలో 18 మీటర్లు ఉన్నాయి. అందుకు ఇక్కడున్న భూమే కారణం. కరువు ఎక్కువగా ఉండే సీమలోని నంద్యాల జిల్లాలో 4 మీటర్లకు భూగర్భ జలాలు పెరిగాయి. రాష్ట్రం మొత్తం మీద తూర్పు గోదావరి, ఏలూరు, ప్రకాశం జిల్లాలో భూగర్భ జలాలు తగ్గాయి. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నుంచి నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. ఈ రెంటిని అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తాం. ఈ ఏడాది రిజర్వాయర్లలో 900 టీఎంసీల నీరు ఉంది. 700 టీఎంసీల వరకూ భూగర్భ జలాలు ఉన్నాయి. 20 లక్షల పంప్ సెట్లు ఉన్నాయి. సాగు, తాగుతో పాటు పరిశ్రమలకు నీటి ఎద్దడి లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**డిమాండ్ ఉన్న పంటల సాగుతో ఆదాయం**

రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలి. వినూత్న పద్దతుల్లో విభిన్న పంటలు పండించాలి. ఏ పంటలకు డిమాండ్ ఉంది, ఎక్కడ మార్కెట్ ఉంది, సాగులో కొత్త పద్దతులు ఏంటి అనే వాటిపై రైతులకు అవగాహన రావాలి. వ్యవసాయ రంగాన్ని రీ-ఓరియేంటేషన్ చేస్తాం. యూనివర్సిటీల్లో చేస్తున్న పరిశోధనలు రైతులకు ఉపయోగకరంగా ఉండాలి. పామాయిల్ సాగులో టెక్నాలజీ ఉపయోగించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు. ఆనాడు పామాయిల్ సాగును ఎన్టీఆర్ ప్రోత్సహించారు. సాగు కోసం మొదటిసారిగా మలేషియా నుంచి మొక్కలు తెప్పించారు. నేడు ప్రపంచీకరణతో మొత్తం మారింది. ఎక్కడో ఉక్రెయిన్ లో జరిగిన యుద్ధం మన పంటలపై ప్రభావం చూపుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు కోపం వస్తే మన రొయ్యి ఎగిరిపోయే పరిస్థితి వచ్చింది. ఇథనాల్ తయారీ కోసం కేంద్ర ప్రభుత్వాలు మొదట మొక్కజొన్న సాగును ప్రోత్సహించాయి. తర్వాత పాలసీ మారడంతో ఇథనాల్ తయారీకి 40 శాతం వరి నూకలు, 60 శాతం జొన్నలు వాడుతున్నారు. దీంతో మొక్కజొన్నకు డిమాండ్ తగ్గి రైతులు నష్టపోయారు. అలాగే డిమాండ్ ఉందని హెచ్డీ బర్లీ పొగాకు భారీగా సాగు చేశారు. తర్వాత మార్కెట్ పడిపోయింది. అంతర్ పంటలు వేసిన రైతులకు లాభాలు వస్తున్నాయి. ఎరువుల వాడకం ఎక్కువగా ఉంటే ఖర్చు పెరిగిపోతుంది. చిత్తూరు జిల్లాలో కొందరు రైతులు మామిడి పండ్లకు పురుగు పట్టకుండా కవర్ పెట్టి జాగ్రత్తలు తీసుకోవడంతో మంచి లాభాలు పొందారని సీఎం తెలిపారు.

**ప్రకృతి సేద్యంతో ఆరోగ్యం పదిలం**

టెక్నాలజీ వినియోగంతో వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. ఒక పంట వరి వేసినప్పటికీ మరో పంటగా హార్టికల్చర్ కు వెళితే ఆదాయం పెరుగుతుంది. నియోజకవర్గానికి ఒక ఎంఎస్ ఎంఈ పార్కు పెడుతున్నాం. రైతులు పండించిన పంటను నేరుగా వినియోగదారునికి విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నాం. నేడు రైస్ తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. కాబట్టి వరితో పాటు ఇతర పంటలపై రైతులు దృష్టి పెట్టాలి. ప్రకృతి సేద్యంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేస్తున్నాం. సీమలో 18 రకాల పంటలు, పండ్లు పండుతున్నాయి. ఎడారిలో పండే ఖర్జూరాలనూ వాళ్లు పండిస్తున్నారు. కాఫీ నుంచి కోకో వరకు, బత్తాయి నుంచి బొప్పాయి వరకు, పట్టు నుంచి పసుపు వరకు...పామాయిల్ నుంచి శనగ వరకు, అగ్రికల్చర్ నుంచి ఆక్వాకల్చర్, హార్టికల్చర్ వరకు....మన దగ్గర పండని పంటలేదు, మన దగ్గర దొరకని ఫలం లేదు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ముందుకెళ్లాలి. డైరీ, పౌల్ట్రీ...మీట్ లో రూ.2 లక్షల కోట్ల జీఎస్డీపీ వస్తుంది. హార్టికల్చర్ లో రూ.లక్షా 85 వేల కోట్ల జీఎస్డీపీ వస్తుంది. చేపలు, రొయ్యల సాగుతో రూ.లక్షా 45 వేల ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో కేవలం రూ.50 వేల ఆదాయమే వస్తుంది. ఒకప్పుడు అరకు కాఫీ ఎవరికీ పెద్దగా తెలీదు. మనం ఇచ్చిన ప్రోత్సాహంతో నేడు అరకు కాఫీ గ్లోబల్ బ్రాండ్ గా మారింది. ఏపీ రైతు తెలివైనవాడు. నీళ్లు ఎక్కడుంటే అక్కడ మన రైతు ఉంటారు. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణతో పాటు ఆఫ్రికా వంటి దేశాల్లోనూ వ్యవసాయం చేస్తున్నారని సీఎం అన్నారు.

**గత పాలకులు ఖజానా ఖాళీ చేశారు**

గడిచిన ఐదేళ్లలో పాలన ఎలా ఉందో మనం చూశాం. జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను సర్వనాశనం చేశాడు. ఖజానా ఖాళీ చేశాడు. కనీసం అప్పు దొరకని పరిస్థితి. తాము దక్కించుకోవాల్సిన భూమిని దక్కించుకోలేకపోతే... ఆ భూములను లిటిగేషన్లో పెట్టేవారు. అలాంటి భూములను 22-ఎ జాబితాలో చేర్చే వారు. అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పలికారు. కూటమిపై నమ్మకంతో ప్రజలు అద్భుత విజయం అందించారు. అన్నింటినీ సరిచేసుకుంటూ వస్తున్నాం. సూపర్ సిక్స్ తో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. తల్లికి వందనం కింద రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. దీపం-2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20 వేలు అందిస్తున్నాం. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే పౌర సేవలు అందిస్తున్నాం. కరెంటు చార్జీలు పెంచబోమనే మాటకు కట్టుబడి ఉన్నాం. వచ్చే సంక్రాంతి నాటికి గుంతలు పడ్డ రోడ్లన్నీ మరమ్మతులు చేస్తాం. ఇప్పటికే టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ సంజీవని కేంద్రాలనే ప్రాజెక్టును తీసుకొచ్చామని సీఎం తెలిపారు.

**విమర్శలు సహజమే**

పాలనలో సంస్కరణలు తీసుకొస్తున్న క్రమంలో అడ్డంకులు సహజం. నాడు నేను ఐటీని ప్రోత్సహించినప్పుడు విమర్శలు చేశారు. డ్వాక్రా సంఘాలు పెట్టినప్పుడు హేళన చేశారు. కానీ నేడు వాటి ఫలితాలు ఎలా ఉన్నాయో చూస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే విశాఖ నగరానికి గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. 20 లక్షల ఉద్యోగాలు కల్పనకు కట్టుబడి ఉన్నాం. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర కల సాకారమవుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

తూర్పు గోదావరి జిల్లా, నల్లజర్ల

-రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా రైతులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి

-నల్లజర్లలోని వ్యవసాయ యాక్షన్ ప్లాన్‌పై చర్చ.

-ప్రధాన పంటలు, అంతర పంటలపై వివరాలు అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి

-నీటి భద్రత విషయంలో మెరుగైన చర్యలు ఏ విధంగా తీసుకోవచ్చనే అంశంపై రైతుల సలహాలు కోరిన సీఎం.

-వరి నుంచి పామాయిల్ సాగుకు మారిన రైతులతో మాట్లాడిన ముఖ్యమంత్రి

-మెరుగైన సాగు విధానాలను పాటించి వ్యవసాయం చేసిన రైతులకు సీఎం సన్మానం

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...

-శాస్త్రవేత్తల చెప్పిన సూచనలను రైతులు పాటించాలి.

-ధరలు బాగా ఉన్నాయి కాబట్టి... అదే పంటను వేయడం కాదు... సైంటిఫిక్‌గా ఆలోచించి ఏ పంట వేయాలో ఆ పంటే వేయాలి.

-నేను రైతుబిడ్డనే ఒకప్పుడు వ్యవసాయం చేసేవాడిని... ఇప్పుడు పరిపాలన చేస్తున్నా.

-భూగర్భ జలాలు పెంచే మార్గాలు చూడాలి.

-పోలవరం, తాడిపూడి లిఫ్ట్ పథకాల ద్వారా నీటిని అందిస్తాం

-ఎరువుల వినియోగం తగ్గేలా చూడాలి... మైక్రో న్యూట్రియన్స్ వినియోగిస్తే ప్రీమియం ధర వస్తుంది.

-ఎన్టీఆర్ హయాంలో మలేషియా నుంచి పామాయిల్ మొక్కలు తెచ్చాం... ఆ తర్వాత పామాయిల్ ధరలు లభించకపోతే... నేనే ధరలు కల్పించేలా చేశాను.

-మెట్ట ప్రాంతాలంటే ఒకప్పుడు చాలా చిన్నచూపు... డెల్టా అంటే చాలా గొప్పగా చెప్పుకునేవారు.

-ఇప్పుడు మెట్ట ప్రాంతాలకు మంచి డిమాండ్ ఉంది.

-పామాయిల్ వేస్ట్‌ను ఎరువుగా వినియోగించుకునే అవకాశం ఉంటుంది.

-పాడి రైతులందరికీ అవసరమైన గడ్డి కోసం ఉమ్మడిగా కొంత స్థలంలో గడ్డి వేసుకోండి.

-గడ్డి పెంపకం కోసం నరేగా నిధులు ఇస్తాం.

-పామాయిల్ పొలాల మధ్య ఉన్న కరెంట్ పోల్స్ పక్కకు మారుస్తాం.

-వ్యవసాయం, ఉద్యాన పంటలు పండించడంతోపాటు వ్యవసాయాధారిత పరిశ్రమలు స్థాపించాలి.

-ప్రతి ఇంటికీ పారిశ్రామిక వేత్త అనేది ప్రభుత్వ విధానం.

-రైతులు కూడా వ్యవసాయాధారిత పరిశ్రమలు పెట్టుకోవాలి... ప్రభుత్వం ప్రోత్సహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

-రైతులు కూడా ఎంఎస్ఎంఈ పరిశ్రమలు నెలకొల్పాలి.

-ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసుకోవాలి... రైతులు పారిశ్రామిక వేత్తలవ్వాలి.

-రైతుల్లో కూడా చాలా మంది చదువుకున్న వారు ఉన్నారు.

-వ్యవసాయ రంగంతో పాటు సర్వీస్ రంగంలో కూడా రైతులు భాగస్వాములు కావాలి.



# లాభసాటి సాగువైపు రైతాంగం పయణించాలి

## - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి



**మాచర్ల ఇంచార్జ్ రెంటచింతల : డిసెంబర్ 03 (లక్ష్యం న్యూస్)**

లాభసాటి సాగువైపు రైతాంగం పయణించాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి సూచించారు. బుధవారం రెంటచింతల మండలం, గోలి గ్రామ రైతు సేవా కేంద్రం వద్ద " రైతన్నా మీకోసం " కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వర్క్ షాప్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వ్యవసాయ, పశుసంవర్ధక శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. .ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి, అధునాతన సాంకేతికతకు పెద్దపేట వేస్తుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. నూతన వ్యవసాయ పద్ధతులపై రైతులు ఎప్పటికప్పుడు అవగాహనపర్చుకోవాలని సూచించారు. పంటలకు గిట్టుబాటు ధర, యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఖరీఫ్ సీజన్ కు ముందుగానే అన్నదాత సుఖీభవ నగదు అందించి, రైతన్నలను ఆదుకుంటున్నామన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని రైతు స్థితిగతులను వారం రోజులు పాటు క్షుణ్ణంగా అధ్యాయనం చేసి, నివేదికను ప్రభుత్వానికి అందజేశామన్నారు. పొలంలో క్రిమి సంహారక రసాయన వాడకం తగ్గించి.., ప్రకృతి వ్యవసాయం వైపు రైతు దృష్టిని మరలించాలని కోరారు. అప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. సహజ సిద్ధంగా పండించిన పంటలకు ప్రపంచ విపణిలో అత్యధిక ధర పలుకుతుందని వెల్లడించారు. ప్రయోగాత్మక వ్యవసాయంతోనే రైతు చేసే సాగులో ప్రగతి కనిపిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచర్లలో ప్రభుత్వ లేఔట్స్ పరిశీలన



**మాచర్ల : డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్**

పట్టణ పరిధిలోని ప్రభుత్వ లేఔట్స్‌ను మున్సిపల్ కమిషనర్ వేణుబాబు బుధవారం పరిశీలించారు. పేదలకు కేటాయించిన స్థలాల్లో హౌసింగ్ స్కీమ్ కింద జరుగుతున్న గృహ నిర్మాణాల పురోగతిని ఆయన అక్కడికి వెళ్లి పరిశీలించి అధికారులను వివరాలు ఎక్కడికి తెలుసుకున్నారు.లేఔట్స్‌ల లో అమీనిటీ స్థలాల కేటాయింపు, ఆక్రమణల అంశాలపై హౌసింగ్ ఏఈ మరియ దాసు తో కలిసి సమీక్ష నిర్వహించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని, లేఔట్స్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ అలీ, తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఉరకలెత్తే యువత పరాన్నజీవులుగా మారకూడదు

## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనంద రెడ్డి



**మాచర్ల ఇంచార్జ్ : 03 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్)**

ఉరకలేత్తే యువత పరాన్న జీవులుగా ఎప్పుడూ మారకూడదని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి సూచించారు. సీడాప్, డీఆర్డీఏ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో డ్వాక్రా మహిళా సంఘాల వీవోలతో గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మారుతున్న యువత దృక్పథంపై ఆయన మాట్లాడారు. గ్రామీణ యువతకు కూటమి ప్రభుత్వం ఒక సువర్ణ అవకాశాన్ని కల్పిస్తుందని, అందరూ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. సీడాప్, డిఆర్డీఏ అందిస్తున్న ఉచిత శిక్షణను అందిపుచ్చుకొని ఉద్యోగ, ఉపాధి రంగాల్లో స్థిరపడాలని కోరారు. ఎంతో కష్టించి తల్లిదండ్రులు చదివిస్తే.., వారిపై ఆధారపడకుండా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా యువత అడుగులు వేయాలని సూచించారు. మహిళలు, యువత ఆర్థిక స్వావలంభన వైపు అడుగులు వేసినప్పుడే ప్రగతి పథంలో ప్రాంతాలన్నీ పరుగులు పెడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని నిజాయితీగా ఉపాధి అవకాశాలను వైపు యువత పయణిస్తేనే ఏ రంగంలోనైనా యువత విజయం సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుందని.., 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే రూ. 25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అన్ని రంగాలు శరవేగంగా ఊపందుకుంటున్నాయని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నియోజకవర్గంలోని ఐదు మండలాల డ్వాక్రా వివోలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బాల్యం నుండే పిల్లలకు నైతిక విలువలు నేర్పాలి... మంత్రి లోకేష్

## శరణాలయం వార్షికోత్సవానికి లోకేష్ కు ఆహ్వానం...



**మంగళగిరి డిసెంబర్ 03 ( లక్ష్యం న్యూస్)**

ఉండవల్లిలోని రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నివాసంలో చినకాకాని షైన్ ఆనంద శరణాలయం నిర్వాహకులు డీజీ నాయక్, శ్రీమతి సంధ్యారాణి, పిల్లలు, మంగళవారం రాత్రి మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శరణాలయంలో ఈనెల 14వ తేదీన జరిగే శరణాలయం ఏడవ వార్షికోత్సవానికి హాజరుకావాలని వారు కోరారు. శరణాలయం నిర్వహణ, పిల్లల సంరక్షణ, విద్య, ఆరోగ్యం, సదుపాయాలు తదితర విషయాలను మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు బాల్యం నుండే నైతిక విలువలను నేర్పించడం వలన మంచి పౌరులుగా తయారవడంతోపాటు సమాజంలో మంచి మార్పు వస్తుందని, ఆ దిశగా పిల్లలను తీర్చిదిద్దాలని ఆయన వారికి సూచించారు. విద్యాశాఖ మంత్రిగా పిల్లల భవిష్యత్తు కోసం తీసుకొస్తున్న మెగా పేరెంట్స్ మీటింగ్, నో బ్యాగ్ డే వంటి ఎన్నో విఫలవాత్మకమైన మార్పులు విద్యార్థులకు ఎంతో మేలు జరిగే విధంగా ఉన్నాయని నిర్వాహకులు అన్నారు. శరణాలయంకు సహాయ సహకారాలు అందించాలని వారు ఆయన్ని కోరారు. ఈ సందర్భంగా శరణాలయం నిర్వాహకులు డీజీ నాయక్, శ్రీమతి సంధ్యారాణిలు మంత్రి లోకేష్ కు బొకే కి బదులుగా నోట్ పుస్తకాలు అందజేశారు.

# మంగళగిరి ప్రజా సమస్యలపై సీపీఐ వినతి - లోకేష్ హామీ


**- సీపీఐ వినతులకు మంత్రి లోకేష్ సానుకూల స్పందన**
**- వినతిపత్రం అందుకున్న మంత్రి లోకేష్ సమస్యల పరిష్కారానికి భరోసా**
**- రోడ్లు-వంతెనలు- డ్రైనేజీ సమస్యలు పనులు ప్రారంభించామని వేగవంతంగా పనులు పూర్తి చేస్తామని తెలిపిన మంత్రి లోకేష్**



**మంగళగిరి డిసెంబర్ 03 ( లక్ష్యం న్యూస్)**

నియోజకవర్గం వ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి నారా లోకేష్ సీపీఐ ప్రతినిధి బృందానికి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడదని ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వం అని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగుతోందని మంత్రి తెలిపారు.మంగళగిరి నియోజకవర్గంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఐటి, విద్యాశాఖామాత్యులు నారా లోకేష్ కి సీపీఐ నియోజకవర్గ సమితి నాయకులు వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా వివరించిన సీపీఐ ప్రతినిధి బృందం, అభివృద్ధి పనులకు వేగం చేకూర్చాలని మంత్రిని కోరింది.ప్రతినిధుల బృందం రేవేంద్రపాడు గ్రామం నుండి మంగళగిరి తెనాలి రోడ్డువరకు రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించడంతో పాటు రోడ్డుపై ఉన్న గుంతలను తక్షణమే పూడ్చివేయాలని కోరారు. రేవేంద్రపాడు వద్ద బకింగ్‌హామ్ కెనాల్‌పై ఉన్న పాత వంతెన స్థానంలో డబుల్ వంతెన నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు.చినకాకాని, మంగళగిరి రత్నాల చెరువు, కాజ గ్రామాల్లో వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం అవసరమని, నిడమర్రు రైల్వే గేటు, తాడేపల్లిలో ప్యారీ కంపెనీ గేటు వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని ప్రతిపాదించారు. తాడేపల్లి నుంచి కాజ వరకు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని, కార్పోరేషన్ పరిధిలోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను తక్షణం పూర్తి చేయాలని కోరారు.మంగళగిరి పట్టణంలో బైపాస్ రోడ్డునుంచి గౌతమబుద్ధ రోడ్డువరకు ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాల్సిన అవసరాన్ని సీపీఐ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గుంటూరు ఛానల్‌కు రెండు వైపులా రివిట్‌మెంట్ వాల్ నిర్మాణం, గ్రామీణ రైతుల కోసం డొంక రోడ్ల ఆధునికీకరణను చేపట్టాలని కోరారు.నియోజకవర్గ పరిధిలోని "బి ఫారం" పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించడం, ఇళ్ల స్థలాలు లేని 20 వేల కుటుంబాలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించివ్వాలని ప్రతినిధులు పత్రంలో పేర్కొన్నారు. అలాగే పోరంబోకు, రైల్వే, ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న కుటుంబాలకు వారికి నివసిస్తున్న స్థలాలపైనే పట్టాలు ఇవ్వాలని సూచించారు.చిర్రావూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుండి కృష్ణానది వరకు పంటపొలాల్లోకి వెళ్లే రహదారి చిన్న వర్షానికే బురదమయమవుతోందని, రూ.63 లక్షల ఎస్టిమేట్ ఉన్నప్పటికీ పనులు ప్రారంభం కాలేదని గుర్తుచేసి, వెంటనే రహదారి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకుంటారన్న నమ్మకాన్ని సీపీఐ నాయకులు వ్యక్తం చేశారు.

# ఆధునికరించిన అసోసియేషన్ భవనం ప్రారంభం...



**మంగళగిరి డిసెంబర్ 03 ( లక్ష్యం న్యూస్)**

మంగళగిరి శ్రీరామ్ నగర్ కాలనీలో ఆధునికరించిన ఏపీఎస్పీ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఏపీఎస్పీ కమాండెంట్ కే నరేష్ బాబు హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు అసోసియేషన్ అధ్యక్షుడు తాటి కృష్ణారావు నాయుడు అధ్యక్షత వహించారు. సభను ఉద్దేశించి కమాండెంట్ నగేష్ బాబు మాట్లాడారు. బెటాలియన్ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర కూడా ప్రధానంగా ఉందని, గతంలో కంటే బెటాలియన్ రాయల్ గా అభివృద్ధి చెందిందన్నారు. అసోసియేషన్ కార్యాలయాన్ని అన్ని అంగులతో ఆధునీకరించుకోవటం అభినందనీయమన్నారు. రిటైర్డ్ అయిన ఏపీఎస్పీ పెన్షనర్స్ కు తమ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఆశీర్వాదం, అసోసియేషన్ కార్యదర్శి వీకే గోవర్ధనరావు, అసోసియేషన్ నాయకులు గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, పీ పావనరావు, ఎమ్మెస్ కే శ్రీధర్, ఎస్ఎస్ రెడ్డి, నాంచారయ్య, భాస్కర్ రెడ్డి, చిన్న వెంకటేశ్వర్లు, రంగారెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ నాయకులు కమాండెంట్ నగేష్ బాబు, అడిషనల్ కమాండెంట్ ఆశీర్వాదం లను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# రైతుల సంతకాల ఫోర్జరీ... నకిలీ దస్తావేజులతో భూముల విక్రయం

**- ఫోర్జరీతో కోట్లు కొల్లగొట్టాడు**
**- రౌడీషీటర్ జలీల్ దందాలకు అడ్డుకట్ట వేయాలని చిన్న కాకాని రైతుల డిమాండ్**



**మంగళగిరి డిసెంబర్ 03 ( లక్ష్యం న్యూస్)**

రైతుల భూములను చేజిక్కించుకునే లక్ష్యంతో నకిలీ దస్తావేజులు సృష్టించడం, ఫోర్జరీ సంతకాలు చేయించడం వంటి తీవ్రమైన అక్రమాలకు జలీల్ అనే వ్యక్తి పాల్పడుతున్నాడని రైతుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.బుధవారం మంగళగిరి నగరంలో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా గత కొద్దికాలంగా భూ వివాదాల పేరిట ఈ వ్యక్తి కార్యకలాపాలు పెరిగిపోవడం రైతుల్లో తీవ్రమైన భయం, ఆందోళనలకు కారణమైంది......సర్వే నెంబర్ 182, బార్ నెంబర్%-%1లోని పది ఎకరాలు 25 సెంట్ల వ్యవసాయ భూమిపై తప్పుడు పత్రాలు సృష్టించి రైతుల సంతకాలను ఫోర్జరీ చేసి ఇతరులకు కోట్లాది రూపాయలకు అమ్ముకున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత కొంతకాలంగా నకిలీ దస్తావేజులు సిద్ధం చేసి, రైతుల సంతకాలను ఫోర్జరీ చేయడం ద్వారా కోట్ల రూపాయల మోసాలకు పాల్పడ్డాడని వారు ఆరోపిస్తున్నారు. ఇటీవల వందమంది సహచరులతో కలిసి భూముల్లోకి చొరబడి రైతులను బెదిరించిన ఘటన గ్రామంలో తీవ్ర ఆందోళనలకు కారణమైంది. రైతులు ప్రతిఘటించడంతో అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు గ్రామస్తులు వెల్లడించారు.రైతుల భూములపై నకిలీ పత్రాలు సిద్ధం చేసి, తప్పుడు నమూనా సర్వేలు చూపిస్తూ భూమిని వదిలివేయాలని, భయభ్రాంతులకు బెదిరింపులకు, ఒత్తిడి తెస్తున్నాడని బాధితులు పేర్కొన్నారు. పలువురు రైతుల సంతకాలను ఫోర్జరీ చేసి పంచాయతీ, రెవెన్యూ రికార్డుల్లో తారుమారు చేయడం వంటి చర్యలు వెలుగులోకి రావడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.చిన్న కాకాని గ్రామ రైతులు రౌడీషీటర్ జలీల్ మరియు అతని ముఠా కొనసాగిస్తున్న అక్రమాలపై చిన్న కాకాని గ్రామ రైతులు మండిపడ్డారు. రీ%-%సర్వే పేరుతో నకిలీ పత్రాలు సృష్టించి భూములను కాజేయాలనే కుట్రలు చేస్తున్న జలీల్‌ను, అతని ముఠా అల్లర్లకు అడ్డుకట్ట వేయాలని రైతులు డిమాండ్ చేశారు.సాగుభూముల్లోకి బలవంతంగా చొరబడి పంటలను ధ్వంసం చేయడం, సెటిల్‌మెంట్ పేరుతో బెదిరింపులు చేయడం, నకిలీ డాక్యుమెంట్లతో భూహక్కులను దోచుకునేందుకు కుట్రలు పన్నడం వంటి చర్యలను జలీల్ ముఠా వ్యవస్థీకృతంగా అమలు చేస్తోందని. గ్రామంలో భయభ్రాంతులు సృష్టిస్తూ రైతుల జీవనోపాధిని దెబ్బతీస్తున్న ఈ రౌడీ మూకపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు."రౌడీషీటర్ జలీల్ అతని ముఠాను అడ్డుకట్ట వేయాలి. మా భూములు, మా పంటలు, మా జీవితం అంత ఆ సాగు భూమిలేనని" అని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి రైతులకు రక్షణ కల్పించాలని, న్యాయవ్యవస్థ బాధితుల పక్షాన నిలవాలని రైతులు డిమాండ్ చేశారు.చిన్న కాకాని గ్రామానికి చెందిన రైతులు భారీ సంఖ్యలో పాల్గొని "రైతులకు న్యాయం చేయాలి %-% జలీల్ దందాలకు అడ్డుకట్ట వేయాలి" అంటూ చిన్న కాకాని గ్రామ రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పొన్నెకంటి నరసింహారావు, పొన్నెకంటి శివన్నారాయణ, పొన్నెకంటి కొండలరావు, పొన్నెకంటి శ్రీనివాసరావు, యార్లగడ్డ అంకినీడు ప్రసాద్, యార్లగడ్డ సాంబశివరావు, పొన్నెకంటి వెంకట్రావు, అన్నవరపు ప్రభాకర్, ఆకురాతి శ్రీనివాసరావు, ముసునూరి సుహాస్, ఉడత శ్రీనివాసరావు, పొదిలి మరియదాసు, నందం చిన్న,తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న హాండ్స్ ఆఫ్ కంపాషన్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్








**నరసరావుపేట డిసెంబర్ 03 (లక్ష్యం న్యూస్)::** హాండ్స్ ఆఫ్ కంపాషన్ ఆధ్వర్యంలో నకరికల్లు మండలంలోని గుళ్ళపల్లి గ్రామం నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 3 తేది అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహిస్తారని ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం దివ్యాంగుల హక్కులు,స్వాభిమానాన్ని, సమానత్వాన్ని, ప్రోత్సహించటం. హాండ్స్ ఆఫ్ కంపాషన్ సంస్థ ఎనేబుల్ ఇండియా వారి సహకారంతో దివ్యాంగుల కొరకు ప్రత్యేకమైనటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశము గ్రామీణ ప్రాంతాలలో ఉన్న దివ్యాంగుల జీవనోపాదులు మెరుగుపరచడం. దీనిలో భాగంగా ఇప్పటివరకు దాదాపు 150 మంది దివ్యాంగులను గుర్తించి వారికి గుంటూరు నందు యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ద్వారా శిక్షణ ఇప్పించటం జరిగింది.శిక్షణ పొందిన వారిలో సుమారు 120 మందికి రూ. 30 లక్షల చొప్పున వ్యక్తిగత రుణాలు ఇప్పించడం జరిగింది. రాబోయే రోజుల్లో కూడా అనేకమంది దివ్యాంగులను గుర్తించి వారికి శిక్షణ ఇప్పించి వారు స్వయం శక్తితో ఎదిగేలాగ సమాజంలో స్వేచ్ఛ గా గౌరవం గా జీవించే విధంగా చేయడమే సంస్థ యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజలి సంస్థ సిబ్బంది మనోహర్, వెంకయ్య, సన ముస్తఫా మరియు గుళ్లపల్లి గ్రామ పెద్దలు అప్పారావు, మస్తాన్వలి డాక్టర్ అహ్మద్, కారాలపాటి వల్లి సుమారు 50 మంది దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# రైతన్న మీకోసం వర్క్ షాప్ గ్రామసభ





**యద్లపాడు డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు మండల వ్యాప్తంగా గత నెల 24 నుండి 29 వరకు 'రైతన్న మీకోసం' వారోత్సవాలు నిర్వహించామని వ్యవసాయ, అనుబంధ రంగాల బృందాలు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్ర పరిధిలో రైతులతో సంభాషించి, ముఖ్యమంత్రి తెలిపిన ఐదు సూత్రాలు అయిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు గురించి వివరించడం జరిగినదని మండల వ్యవసాయ అధికారి ఏ హరిప్రసాద్ తెలిపారు.రైతన్న మీకోసం వారోత్సవాలలో భాగంగా రైతు సేవ కేంద్ర సిబ్బంది రాబోవు మూడు సీజన్లకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడం కొరకు మండలంలోని అన్ని సచివాలయ పరిధిలో గ్రామసభలు నిర్వహించడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉన్నవ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఏ హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్థిరమైన ఆదాయం, గ్రామీణ ఉపాధి, మహిళలకు ఆర్థిక సాధికారత మరియు పట్టు పరిశ్రమలకు ప్రభుత్వ మద్దతు తదితర అంశాలపై రైతులకు వివరించారు. పట్టు పరిశ్రమకు ఇచ్చే రాయితీల గురించి విపులంగా రైతులకు జిల్లా అధికారి వివరించారు.పశు సంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు, సామూహిక నట్టల నివారణ కార్యక్రమం, యానిమల్ హెల్త్ క్యాంప్స్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా బహువార్షిక పశు గ్రాసాల సాగు, నీటి తొట్టెల నిర్మాణం, మినీ గోకులం షెడ్, గడ్డి విత్తనాల సరఫరా, పశుదాణా సరఫరా, పశువుల బీమా పథకం, లింగ నిర్ధారణ వీర్యం, నేషనల్ లైఫ్ స్టాక్ మిషన్ వంటి అంశాల గురించి రైతులకు వివరించరు. గ్రామాల కార్యాచరణ ప్రణాళిక తయారీ కొరకు వ్యవసాయ విశ్వవిద్యాలయంకీటక విభాగం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సాంబశివరావు, బ్రీడింగ్ డిపార్ట్మెంట్ డాక్టర్ చాముండేశ్వరి, అగ్రికల్చర్ ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ డాక్టర్ రామారావు పాల్గొన్నారు. కీటక శాస్త్ర విభాగం శాస్త్రవేత్త సాంబశివరావు మాట్లాడుతూ, రైతులు వారి గ్రామ పరిధిలో ఉన్న ఇబ్బందులను గమనించి వాటిని నుండి అధిగమించుట కొరకు సరైన ప్రణాళిక రచించుకొని దానికి అనుగుణంగా సాగుచేసిన అధిక దిగుబడులు సాదించవచ్చును అని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయం వైపు అడుగు వెయ్యవలెనని తెలిపారు. అగ్రికల్చర్ ఎకనామిక్ శాస్త్రవేత్త డాక్టర్ రామారావుమాట్లాడుతూ రైతులందరూ సంఘటితంగా ఉంటేనే మంచి అభివృద్ధి సాధించగలుగుతారని తెలిపారు దీని కొరకు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ( ఎఫ్ పి ఓ) ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అలాగే వ్యవసాయ విద్యాలయం నుండి మార్కెట్ ఇంటిలిజెన్స్ ద్వారా రాబోవు రెండు నెలల్లో ముఖ్య పంటలకు మార్కెట్ వ్యాల్యూ అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ మహిళ రైతు కోటేశ్వరమ్మ మాట్లాడుతూ వేసవిలో పిఎండిఎస్ విధానంలో 365 రోజులు భూమిని ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంటతో భూమిని కప్పి ఉంచినచో భూమిలో పోషకాలు బాగా పెరిగి ప్రకృతి వ్యవసాయ సాగు కి దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కుర్రా వేణు, రైతులు భక్తుల రామారావు, కుర్రా రత్తయ్య వారి అనుభవాలను శాస్త్రవేత్తలకు తెలియజేశారు. గ్రామ సభను ఉద్దేశించి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు వీరారెడ్డి మాట్లాడుతూ రైతు సోదరులందరూ ముఖ్యమంత్రి తెలిపిన ఐదు అంశాల గురించి కూలంకషంగా చర్చించుకొని అధిక దిగుబడుల వైపు పయనించాలని ఆకాంక్షించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు మాట్లాడుతూ అందరు అధికారులు, రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షమేరకు వ్యవసాయ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమలత, మండల వ్యవసాయ అధికారి ఏ హరి ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ జయ బాబు, వీఆర్వో అశోక్, గ్రామ వ్యవసాయ సహాయకులు సౌజన్య, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# డ్రగ్స్,సైబర్ క్రైమ్,లోన్ ఆప్స్, జోలికి వెళ్ళవద్దు..

## బాపట్ల పట్టణ సిఐ రాంబాబు.





**బాపట్ల రూరల్ డిసెంబర్ 03(లక్ష్యం న్యూస్)**

ఆచార్యా ఎన్జీరంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల నందు బుధవారం ఈగల్ టీం మరియు శక్తి టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు యాంటి ర్యాగింగ్, మాదకద్రవ్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ సీనియర్స్ అనేవారు జూనియర్స్ కు ఆదర్శంగా ఉండాలని అన్నారు. ర్యాగింగ్ పేరుతో జూనియర్స్ ను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. జూనియర్స్ అనే బేధం లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్స్ వెబ్ సైట్ ద్వారా ఫోన్స్ ద్వారా మోసం చేసే అవకాశం ఉంటుందని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మీ మొబైల్ కు అపరిచిత వ్యక్తులు మెసేజ్లు పంపి మీ బ్యాంకు ఖాతాలో ఉన్న సొమ్మును దోచుకునే అవకాశాలు ఉన్నాయని అందువలన అప్రమత్తంగా ఉండాలని ఏ మెసేజ్లు మొబైల్ కి వచ్చినా జాగ్రత్తగా వ్యవహరించి ఓపెన్ చేయాలని అన్నారు. అనుమానిత లింకులను ఏపీకే ఫైల్స్ ను ఓపెన్ చేయవద్దని విద్యార్థులకు సూచించారు. లోన్ యాప్స్ నమ్మి మోసపోవద్దని వాటిని నమ్మవద్దని లోన్ అప్స్ లో డబ్బులు తీసుకుంటే మీ వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తారని అన్నారు. అదేవిధంగా మ్యాట్రిమోనీ యాప్స్ డిజిటల్ అరెస్టులను నమ్మవద్దు ఎవరైనా మీకు ఫోన్ చేసి అరెస్టు చేసామని డిజిటల్ అరెస్ట్ అని తెలిపినట్లైతే వెంటనే మాకు సమాచారం అందించాలని తెలిపారు. డ్రగ్స్ అనే మహమ్మారి వైపు వెళ్లి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని డ్రగ్స్ వలన 60 ఏళ్ల జీవితం 30 ఏళ్ళకే నాశనం అవుతుందని తెలిపారు. అదేవిధంగా వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని తెలిపారు ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్లో శక్తి యాప్పు ఇన్స్టాల్ చేసుకోవాలని శక్తి అప్పు ఉంటే మీ వద్ద కవచం ఉన్నట్టే అని అన్నారు. ఆపదలో ఉంటే శక్తి యాప్ ఎంతో ఉపయోగపడుతుందని మీ వెంట పోలీసు ఉన్నట్టే అని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు,కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే కృపావతి , అసోసియేట్ ప్రొఫెసర్ రవి బాబు,విజయ కుమార్,ఈగల్ టీం,శక్తి టీం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



**చీరాల డిసెంబరు 3 (లక్ష్యం న్యూస్)**

దివ్యాంగుల అవసరాల మేరకు విద్యాబుద్ధులు అందించాలని మండల విద్యాశాఖ అధికారిణి పి సుధారాణి అభిప్రాయపడ్డారు. బుధవారం ఈపురుపాలెం ఎంపీపీ మోడల్ స్కూల్, భావన రుషి పేట లోని భవిత సెంటర్లో నిర్వహించిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జడ్పీహెచ్ఎస్ క్లస్టర్ చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సంబంధిత ఎక్సర్సైజు లను చేపించాల్సిన అవశ్యకత ఉందన్నారు. అనంతరం ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన బాలలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, హేమంత్ కుమార్, లలిత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు, అధికారులకు అవగాహన సదస్సు



**పెదకాకాని, డిసెంబర్ 3. లక్ష్యం న్యూస్:**

మండలం పరిధిలోని నంబూరు గ్రామం లో బుధవారం రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా పెదకాకాని మండల స్పెషల్ ఆఫీసర్ %వీ.నా.చీ% రావు మరియు లాం శాస్త్రవేత్త మోహన్ రెడ్డి సారథ్యంలో రైతులకు మరియు అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.ఈ సదస్సులో స్థానిక వ్యవసాయ అధికారి కే. రమణకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయంలో ఐదు కార్యాచరణ విధానాలను చెప్పడం జరిగినది తెలిపారు.నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వం నుంచి మద్దతు. గురించి తెలిపారు. నంబూరు గ్రామంలో వ్యవసాయ ఉత్పాదకత పెంచడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందని రైతులు అధికారులు చర్చించినారు. లాం సైంటిస్టు మోహన్ రెడ్డి వరి తర్వాత పండించే పెసర మినుము పంటలపై యాజమాన్య చర్యలు వివరంగా తెలపడం జరిగింది. నంబూరు గ్రామ రైతులు పెదకాకాని మండల స్పెషల్ ఆఫీసర్ కి టార్పాలిన్ మరియు సిర్పాలీన్ పట్టలు కావాలని అలానే వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రోటవేటర్లు తైవాన్స్ స్ప్రేయర్లు కావాలని అడిగినారు, దానికి స్పెషల్ ఆఫీసర్ స్పందించి మీ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. తదుపరి తూర్పుగోదావరిలో జరుగుతున్న ముఖ్యమంత్రి పర్యటన ప్రత్యక్ష ప్రసారం రైతులకి చూపించారు. తరువాత నాచురల్ ఫార్మింగ్ కు సంబంధించిన %ూవీణూ% కిట్స్ శాంతి రైతులకు %ూవీణూ% విత్తనాల గురించి వాటి లాభాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో నంబూరు పిఎసిఎస్ ప్రెసిడెంట్ మాకిరెడ్డి జయరామిరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు జొన్నల మురళీకృష్ణ రెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొనినారు.

# నేడు దాచేపల్లిలో సిపిఐ జనరల్ బాడీ సమావేశం

## -రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య రాక



**మాచర్ల ఇంచార్జ్ : 03 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్)**

ఈ రోజు దాచేపల్లి లోని నారాయణపురం సిపిఐ కళ్యాణ మండపంలో జరగనున్న జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మాచర్ల ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సమావేశంలో సిపిఐ ఆవిర్భవించి ఈ నెల 26 కు నూరేళ్లు పూర్తవుతున్న సందర్భంగా చలో ఖమ్మం, సభ్యత్వాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, పల్నాడు జిల్లా ఇంచార్జ్ అక్కినేని వనజ, జిల్లా సెక్రటరీ మారుతి వరప్రసాదరావు, జాయింట్ సెక్రటరీలు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు హాజరవుతారన్నారు. సమావేశానికి మాచర్ల, గురజాల నియోజకవర్గాల నుండి సిపిఐ నాయకులు కార్యకర్తలు కార్మికులు అభిమానులు భారీగా తరలిరావాలని ఆయన కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం.



**నరసరావుపేట డిసెంబర్ 03 (లక్ష్యం న్యూస్) ::**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం స్థానిక స్థానిక భవిత కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, జిల్లా సమీకృత కోఆర్డినేటర్ సెల్వరాజ్, నవభారత దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే కృష్ణమూర్తి , ఏ ఎం ఓ పూర్ణచంద్రరావు, డిసి టీబి పాఠశాల సెక్రెటరీ నాయక్ , ఫిజియోథెరపిస్ట్ పెద్దన్న రావు నాయక్ భవిత పాఠశాల ఉపాధ్యాయులు పద్మజ ,మేరీ కుమారి తదితరులు పాల్గొన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం ఎన్నో పథకాలను అందిస్తుందని అన్నారు. సామజక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

# లక్ష్యం సాధనా దిశగా పయనిస్తే విజయం తథ్యం



**గుంటూరు డిసెంబర్ 3 (లక్ష్యం న్యూస్)**

దివ్యాంగులు ,లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఏ రంగంలోనైనా ముందుకు సాగితే విజయం సాధ్యమని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర దివ్యాంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరరావు, జాయింట్ కలెక్టర్ శ్రీవత్సవ, ఎమ్మెల్యే గళ్ళ మాధవి అన్నారు. బుధవారం ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా దివ్యాంగులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అలాగే క్రీడా పోటీల్లో విజేతలైన దివ్యాంగులకు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గోనుగుంట్ల కోటేశ్వరరావు ,ఈశ్వరరావు ,శ్రీవత్సవ, మాధవి మాట్లాడారు, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం, అధికార యంత్రాంగం కృత నిశ్చయంతో ఉందని ప్రకటించారు. దివ్యాంగుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అనేక పథకాలుప్రవేశపెట్టారన్నారు. ముఖ్యంగా దివ్యాంగుల పింఛన్ ను రెండు, మూడు రెట్లు పెంచి వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. దివ్యాంగుల సమస్యలను ఆలకించారు. ముఖ్యంగా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి నివ్వాలన్నారు. అలాగే జిల్లాకు ఒక నైపుణ్య అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసి ఉపాధి శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. దివ్యాంగులకు కార్పొరేట్ ప్రైవేట్ సంస్థల్లో ప్రత్యేక ఉద్యోగ కోటాలు అమలు చేయాలన్నారు. దివ్యాంగుల భవిష్యత్తుకు అడ్డంకిగా ఉన్న జీవో నెంబర్ 77ను సవరించాలని కోరారు. దివ్యాంగులకు అన్ని శాఖల్లో కచ్చితంగా మూడు శాతం రిజర్వేషన్ అమలు చేసి తీరాలని కోరారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న వారికి, కింది అంతస్తులోనే విధులు నిర్వహించేలా అవకాశం కల్పించాలన్నారు. దివ్యాంగుల సమస్యలను సాధక బాధలను ఆలకించిన నేతలు, సీఎం చంద్రబాబుతో చర్చించి పరిష్కరించి న్యాయం చేస్తామని గోనుగుంట్ల కోటేశ్వరరావు,ఈశ్వరరావు, శ్రీవత్సవ , మాధవి భరోసా ఇచ్చారు

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఘన సత్కారించిన విప్ తంగిరాల సౌమ్య



**నందిగామ డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్**

నందిగామ కాకాని నగర్‌లో కూటమి నేతలు, అధికారులతో కలిసి ప్రతిభను గుర్తించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ పట్టణం కాకాని నగర్‌లో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,కమిషనర్ లోవ రాజు,కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొని విభిన్న ప్రతిభను ప్రదర్శిస్తూ ఎదుగుతున్న దివ్యాంగులను సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "దివ్యాంగులు సమాజానికి భారమయ్యే వారు కాదు వారు సరైన అవకాశాలు లభిస్తే అసాధ్యాన్నే సాధ్యంగా మార్చగల శక్తిని కలిగినవారు. వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు సమాజానికీ ఉంది" అని అన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన దివ్యాంగులకు ప్రశంసాపత్రాలు, మోమెంటోలు అందజేయగా, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు విశేషంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, దివ్యాంగులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ద్విత్వా తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



**లక్ష్యం న్యూస్( తడ )డిసెంబర్03**

దిత్వా తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గం లోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పరిశీలించి ప్రత్యక్షంగా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వాటంబేడు గ్రామం మరియు వాటంబేడు కుప్పం, కారిజాత, కాదలూరు పరిసర ప్రాంత ప్రజలను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో డ్రైన్, నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి సంబంధిత అధికారులను జరిగిన పంట నష్టం పై సర్వే చేసి సమగ్ర నివేదిక అందజేయాలని అధికారులకు తెలియజేశారు.కాదలూరు గ్రామంలో బ్రిడ్జ్‌పైగా ప్రవహిస్తున్న నీరు ప్రజలకు ప్రమాదకరంగా మారుతోందనిఈ ప్రాంతానికి హై-లెవల్ బ్రిడ్జ్ అవసరమనిసంబంధిత శాఖకు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్,సెల్వం,పలణి, సుదర్శన్, ఏకాంబరం, జయపాల్, సుధా,మాజీ సర్పంచ్ చంద్రయ్య, వల్ల విజయమ్మ కుక్క తోటి చెంచురామయ్య వేలూరు మధు దారా రవి తాసిల్దార్ యన్ శరత్ బాబు, ఎంపీడీవో శేఖర్ నాయక్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మయ్య, కృష్ణారావుల అనుబంధం విడదీయలేనిది
















- ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్
- ఘంటసాలలో ఘనంగా బ్రహ్మయ్య 127వ జయంతి, ఎంవీ కృష్ణారావు శత జయంతి
- ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం

**ఘంటసాల: డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్**

గొట్టిపాటి బ్రహ్మయ్య, ఎంవీ కృష్ణారావుల అనుబంధం విడదీయలేనిదని ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం ఘంటసాలలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో శాసన మండలి మాజీ చైర్మన్, పద్మభూషణ్ గొట్టిపాటి బ్రహ్మయ్య 127వ జయంతి, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల సందర్భంగా గురు శిష్య సంస్మరణ సభ, విజయవాడ ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు బ్రహ్మయ్య, కృష్ణారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజా మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో సైమన్ గో బ్యాక్ నినాదంతో చట్ట ఉల్లంఘన ఉద్యమంలో ఈ ప్రాంతం నుంచి కీలక పాత్ర పోషించిన నేత బ్రహ్మయ్య అని తెలిపారు. గాంధేయవాదిగా, ఖద్దరు వాదిగా, రైతు పెద్దగా బ్రహ్మయ్య ఖ్యాతి గడించారని తెలిపారు. ఈ ప్రాంత ఘన చరిత్ర నేటి యువత తెలుసుకోవాలన్నారు. జాతి నిర్వీర్యం కాకుండా ఉండాలంటే మహనీయుల ఆలోచనలు, ఆశయాలను నేటితరం పుణికి పుచ్చుకోవాలన్నారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని రెండున్నర ఏళ్ళు జైలులో ఉన్న పోరాట యోధులు బ్రహ్మయ్య అని తెలిపారు. రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదిగిన బ్రహ్మయ్య ఉమ్మడి రాష్ట్ర శాసన మండలి చైర్మనుగా సేవలు చేశారన్నారు. బ్రహ్మయ్య శిష్యునిగా మండలి వెంకట కృష్ణారావు రాష్ట్ర రాజకీయాల్లో ప్రభావవంతమైన పాత్ర పోషించారని తెలిపారు. బ్రహ్మయ్య శిష్యునిగా ఎంవీ కృష్ణారావు విలువలు కలిగిన రాజకీయాలతో గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ మహనీయులు గొట్టిపాటి బ్రహ్మయ్య, ఎంవీ కృష్ణారావు విద్యార్థి దశ నుంచి సమాజానికి సేవలు, అనేక త్యాగాలు చేసి విలువలు కలిగిన జీవితాలు గడిపి స్ఫూర్తిప్రదాతలుగా నిలిచారన్నారు. గొప్ప నాయకులు కలిగిన దివిసీమ మొదటి నుంచి సంస్కృతి, వ్యవసాయ రంగాల్లో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. దివిసీమ పేరు చెబితే గుర్తుకు వచ్చే మొదటి పేరు మండలి వెంకట కృష్ణారావు అన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తన తండ్రి మండలి వెంకట కృష్ణారావుకు గొట్టిపాటి బ్రహ్మయ్య రాజకీయ గురువని తెలిపారు. ఆయనను మనువడిలా భావించి ఆప్యాయత పంచారని వారితో ఉన్న అనుబంధం స్మరించుకున్నారు. విద్యార్థి దశలో క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా అవనిగడ్డ హైస్కూలుపై జాతీయ జెండా ఎగురవేసిన ఎంవీ కృష్ణారావు చిలకపాటి సుబ్బారావు ద్వారా బ్రహ్మయ్య పరిచయం పొందారన్నారు. నాటి నుంచి బ్రహ్మయ్య కృష్ణారావును తన వెంట తిప్పుకుంటూ విద్యార్థి దశలో ఉన్న కృష్ణారావును రాజకీయంగా ముందుకు నడిపి యుక్త వయసులో ఎంపీ అయ్యేందుకు ముఖ్య కారకులయ్యారని తెలిపారు. రైతు ఉద్యమాలు, జమిందారీ రద్దు ఉద్యమాల్లో బ్రహ్మయ్య పాత్ర కీలకమన్నారు. బ్రహ్మయ్య కుటుంబంతో తమకున్న అనుబంధం స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఘంటసాల అంబేద్కర్ నగర్ కనకదుర్గ భజన సమాజం మహిళలకు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, శ్రీకాకుళం ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) ఆర్థిక సహాయం రూ.18వేలతో చీరలు పంపిణీ చేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, స్వచ్ఛ ఘంటసాల కన్వీనర్ గొర్రెపాటి సురేష్, వేమూరి సాయి వెంకటరమణ, జ్యేష్ఠ రాజశేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, బ్రహ్మయ్య మనుమడు గొట్టిపాటి జవహర్ - నీరజ దంపతులు, ముని మనుమడు కొండపల్లి భానుప్రసాద్ - కళ్యాణి దంపతులు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, సర్పంచ్ అంకం మారుతీరావు, ఏఎంసీ డైరెక్టర్ కోలపల్లి శ్రీవర్ష, జనసేన పార్టీ నాయకులు యార్ల శ్రీకాంత్, అనుమకొండ పూర్ణ చంద్రశేఖర్ (ప్రెస్ పూర్ణ), సుగ్గన పవన్ కుమార్, యడ్లపల్లి బుజ్జి, బీజేపీ మండల అధ్యక్షులు తాళ్లూరి ఫణి హరిప్రసాద్, టీడీపీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షులు గుత్తికొండ వంశీకృష్ణ, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ భరత్ చంద్ర, డాక్టర్ సాయినాథ్, డాక్టర్ రజాక్, డాక్టర్ వినయ్, డాక్టర్ కృష్ణసాహి, డాక్టర్ కిషోర్, డాక్టర్ షకూర్ వంద మందికి పైగా రోగులకు ఈసీజీ, ఎకో, షుగర్, బీపీ పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా వైద్యులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్ ఘనంగా సత్కరించారు.

# దివ్యాంగుల దినోత్సవ నిర్వహణపై భగ్గుమన్న దివ్యాంగులు

**గుంటూరు డిసెంబర్ 3 (లక్ష్యం న్యూస్)**

.ఎన్టీఆర్ స్టేడియంలో బుధవారం జరిగిన విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకల నిర్వహణ నిర్వహణపై దివ్యాంగులు మండిపడ్డారు .ఇన్చార్జి ఏడి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలను అస్తవ్యస్తంగా నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షం సాకుతో సభ వేడుకలను స్టేడియం అండర్ గ్రౌండ్ లో ఏర్పాటు చేశారన్నారు. దాంతో దివ్యాంగులు వీల్ చైర్స్ తో లోపలికి వెళ్లలేక తీవ్రెక్కట్లకు గురయ్యామని దివ్యాంగులు వాపోయారు. విశాలమైనఓపెన్ గ్రౌండ్లో టెంట్ సదుపాయం ఏర్పరిస్తే ఈ దుస్థితి తప్పేదని అన్నారు. ముఖ్యంగా దివ్యాంగుల దినోత్సవ బడ్జెట్ను నాలుగు లక్షల రూపాయలకు కేటాయిస్తే, వారు కేవలం రెండు లక్షల కేటాయించారని, మరో రెండు లక్షల ను జనవరి 4న జరిగే అందుల డే నిర్వహణకు కేటాయించారని మాయమాటలు చెప్పారన్నారు. ఇదే విషయాన్ని మేము రాష్ట్ర అధికారులను సంప్రదిస్తే అది వాస్తవం కాదని, అప్పటి బడ్జెట్ విడిగా ఉంటుందని తెలిపారు అన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో , అరకొర నిధులతో ఉత్సవం నిర్వహించుకోవాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు. కనీసం భోజనం కూడా సక్రమంగా పెట్టలేదని మండిపడ్డారు. ఇటువంటి దుస్థితి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోకపోతే, దివ్యాంగులమంతా భారీ ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తమకు అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా ఉంటుందన్నారు .అయితే జిల్లా అధికారులు మాత్రం మొక్కుబడిగా ఉత్సవాలు నిర్వహించి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# నేడు రాయచోటి లో జరిగే కృతజ్ఞభివందన సభను జయప్రదం చేయండి

**- లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు**

**యనమల మదన్మోహన్**

**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**

రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించినందుకు ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర రవాణా,యువజన%డ% క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసా రెడ్డి , ఉప సంఘం కమిటీ సభ్యులకు మరియు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపేందుకు ప్రత్యేక కృతజ్ఞత ర్యాలీని జయప్రదం చేయవలసిందిగా నిర్వహించనున్నారని కార్యక్రమం ఉదయం 9 గంటలకి చెక్ పోస్ట్ శివాలయం నుండి బంగ్లా వరకు మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు అనంతరం గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభలో సన్మాన కార్యక్రమం వివిధ సంఘాల నాయకులు, మేధావులు, వ్యాపారస్తులు పాల్గొనున్నారు. కావున లక్కిరెడ్డిపల్లి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, వ్యాపారస్తులు,ప్రజలు పాల్గొని సభను విజయవంతం



లక్కిరెడ్డిపల్లి మండల తెదేపా ఇంచార్జ్ యనమల మదనమోహన్

# రైతన్నకు భరోసా...సేంద్రియ సాగుకు మద్దతు

# "రైతన్న మీకోసం"లో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్:రైతుతో కలిసి భూమి పరిశీలన, పంట వివరాల అవగాహన %-% కూటమి ప్రభుత్వ ప్రయోజనాలపై అవగాహన %-% రైతు కుటుంబానికి కరపత్రాలు పంపిణీ" రైతులతో మరింత సన్నిహితంగా మమేకమై సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహానికి తనవంతు మద్దతు అందించారు. నేరుగా రైతు భూమికి వెళ్లి, రైతుతో కలిసి సదరు సాగు భూమిని పరిశీలించిన ఆమె అక్కడ సాగవుతున్న సేంద్రియ పంటల వివరాలను సవివరంగా అడిగి తెలుసుకున్నారు.సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసే విధానం, ఎరువులు %-% పురుగుల మందుల వినియోగం, దిగుబడి శాతం, సాగు వ్యయాలు తదితర అంశాలపై రైతుతో ప్రత్యేకంగా చర్చించి అవసరమైన సూచనలు, ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు, అందిస్తున్న సబ్సిడీలు, సాంకేతిక సహాయం, మార్కెటింగ్ మద్దతు వంటి అంశాలను రైతులు, రైతు నాయకులకు వివరించారు.రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతు నిలబడితేనే రాష్ట్రం నిలబడుతుందని స్పష్టంగా పేర్కొన్నారు. సేంద్రియ సాగు ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తితో పాటు భూమి సారవంతతను కాపాడుతున్న రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా రైతు కుటుంబానికి అవగాహన కరపత్రాలను అందజేసి, భవిష్యత్‌లో మరింతగా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు రైతులు,రైతు నాయకులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచసూత్రాల అమలుతో

## రాష్ట్రంలోవ్యవసాయం కొత్తపుంతలు తొక్కుతుంది ప్రత్తిపాటి


**-మారుతున్న ఆహారపు అలవాట్లు.. కాలానికి తగినట్టు రైతాంగం ఆలోచనలు.. సాగు విధానాలు మారితేనే ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ అన్న పేరు చిరకాలం నిలుస్తుంది : ప్రత్తిపాటి.**

**-రైతన్నా మీకోసం ముగింపు సందర్భంగా రైతాంగానికి పలు సూచనలు చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ అన్న ఖ్యాతి చిరకాలం కొనసాగాలన్నా..రాష్ట్ర వ్యవసాయ విధానాలు ప్రపంచ సేద్యానికి ఆదర్శంగా నిలవాలన్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల నుంచి పుట్టిన పంచసూత్రాల పై ప్రతిరైతు అవగాహన పెంచుకొని, ఆచరణలో పెట్టాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం ముగింపు కార్యక్రమం సందర్భంగా ఆయన బుధవారం రైతుల్ని ఉద్దేశించి ఒక ప్రకటన విడుదల చేశారు. గత కొన్ని రోజులుగా వ్యవసాయంలో అనుసరించాల్సిన నూతన విధానాలు, సాగు మెళకువలపై ప్రజాప్రతినిధులు, కూటమిశ్రేణులు, వ్యవసాయ అధికారులు, సిబ్బంది రైతులకు తెలియచేసి, సాగువిధానంలో వారిని చైతన్యవంతుల్ని చేయడం జరిగింది. రైతన్నా మీకోసం కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల్లోని అంతర్యాన్ని ప్రతి రైతు అర్థం చేసుకోవాలి. మారుతున్న కాలానుగుణంగా.. ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లకు తగినట్టుగా రైతాంగం కొత్త పంటల సాగుపై దృష్టి సారించేలా చేయాలన్నదే ప్రభుత్వం చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమం ప్రధానోద్దేశం. ప్రభుత్వం ప్రతిపాదించిన పంచసూత్రాల్ని సాగులో అమలుచేస్తే రాష్ట్ర వ్యవసాయం కొత్తపుంతలు తొక్కడం ఖాయం. తక్కువ నీటితో ఎక్కువ సాగు.. అధిక దిగుబడులు పొందడంపై దృష్టి పెట్టాలి.




మార్కెట్లో ఎక్కువగా డిమాండ్ ఉన్న పంటలు, ప్రజలు విరివిగా వినియోగించే పంటల సాగుచేపట్టే దిశగా చేయాల్సిన మరో ఆలోచనే.. డిమాండ్ ఆధారిత వ్యవసాయం. అన్నింటి కంటే ముఖ్యమైన అంశమైన వ్యవసాయంలో సాంకేతికత ప్రతి రైతు విధిగా ఆచరించాల్సిన విధానం. తుపాన్లు, చీడపీడల ప్రభావం నుంచి పంటల్ని కాపాడుకోవాలన్నా.. నేలకు అనువైన పంటల్ని ఎంపిక చేసి, ఎక్కువ దిగుబడులు పొందాలన్నా .. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మేళవించక తప్పని పరిస్థితి. మూస ధోరణలకు భిన్నంగా రైతులు తప్పనిసరిగా సాగులో వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టి, వాటిపై పూర్తి స్థాయిలో పట్టుసాధించాలి. అప్పుడే తక్కువ శ్రమ.. పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందగలరు. శ్రమించి పండించిన పంట ఉత్పత్తుల్ని సొమ్ముచేసుకోవడంలో అతి ముఖ్యమైంది ఫుడ్ ప్రాసెసింగ్ విధానం. తాము పండించే పంట ఉత్పత్తుల్ని తామే పలురకాలుగా ప్రాసెస్ చేసి నిల్వచేసి వినియోగదారులకు అందించడంద్వారా రైతులు మరిన్ని లాభాలు పొందే అవకాశాలు అధికంగా ఉన్నాయి. అందుకు అవసరమైన చేయూత అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయి. రైతులు చేయాల్సిందల్లా కొత్త పంటల్ని. సరికొత్త విధానాలతో సాగు చేసి.. అధిక దిగుబడులు సాధించడమే. పైన చెప్పినవన్నీ ఒకెత్తు అయితే.. రైతాంగానికి, సేద్యానికి ప్రభుత్వాల మద్ధతు అన్నింటి కంటే కీలకమైంది. ఈ దిశగా ఇప్పటికే చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి అండగా నిలిచింది. ధరలు పడిపోయిన పలు పంటల కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టింది. పొగాకు, మిర్చి, మామిడి, ధాన్యం కొనుగోళ్ల ను సకాలంలో జరిపి ఆయా పంటల రైతాంగానికి కొండం ధైర్యమిచ్చింది. ప్రస్తుతం చేపట్టిన పత్తి కొనుగోళ్ల లో కూడా రైతులకు అన్యాయం జరగకుండా కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర నాయకత్వం ఒత్తిడి తీసుకొస్తోంది. అలానే నియోజకవర్గ పొగాకు రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం గతంలో బర్లీ పొగాకు కొనుగోళ్లను విరివిగా చేపట్టింది. రైతు ఉత్పత్తుల కొనుగోళ్లలో రైతులకు నష్టం చేకూర్చేలా ఉన్న పలు నిబంధనల్ని మార్చడం.. సరళతరం చేయడంపై కేంద్రప్రభుత్వం వెంటనే దృష్టి సారించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాల సూచనలు, సలహాలకు అనుగుణంగా రాష్ట్ర రైతాంగం తాము అనుసరించే సాగు విదానాలతో పాటు పంచసూత్రాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. వ్యవసాయ యంత్రపరికరాలు, టార్పాలిన్లు, ట్రాక్టర్లు, తైవాన్ స్ప్రేయర్లు, డ్రోన్లను రైతులకు సబ్సిడీపై అందించే దిశగా ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించింది. దానిలో భాగమే రైతుల ఇళ్లకు వచ్చి వ్యవసాయ సిబ్బంది, అధికారులు సేకరిస్తున్న వివరాలు. అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వసాయం.. సబ్సిడీ సకాలంలో అందించడంలో వ్యవసాయ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలి. ” అని మాజీమంత్రి, శాసనసభ్యులుప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో సూచించారు.

## రాష్ట్రవ్యాప్త నిరసనలను జయప్రదం చేయండి




గుంటూరుడిసెంబర్ 3 (లక్ష్యం న్యూస్)రైతు సమస్యలు, వైద్య కళాశాలల ప్రవేటీకరణపై సీపీఐ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలలో పార్టీ శ్రేణులు, రైతులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం గుంటూరు సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని మార్కెట్ యార్డుల వద్ద నిరసనలు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా 17 మెడికల్ కాలేజీల వద్ద ఈ నెల 18న భారీఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు తుంగలో తొక్కారని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక విలవిలలాడిపోతున్నారని అన్నారు. వ్యవసాయం దండగ అని గతంలో చేసిన చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు నిజం చేస్తున్నారని మండిపడ్డారు. రైతాంగం కంట తడిపెట్టిన ఏ రాష్ట్రం కానీ, ఏ దేశం కానీ ప్రపంచంలో బాగుపడిన దాఖలాలు లేవని, గత వైసీపీ ప్రభుత్వం రైతాంగాన్ని విస్మరించిన కారణంగానే అధికారానికి దూరంగా పెట్టారన్నారు. కార్పొరేట్ వర్గాలకు మేలు చేసేందుకే పీపీపీ విధానం తీసుకొచ్చి పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యం దూరం చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇస్తామని హామీని చంద్రబాబు విస్మరించారని విమర్శించారు. పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో గంజాయి బ్యాచ్ ఆగడాలు హెచ్చుమీరుతున్నాయన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై మరొకరు విమర్శలు మాని వెంటనే గంజాయిని నిర్మూలించడానికి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నె 26వ తేదీకి సీపీఐ 100 సంవత్సరాలు పూర్తిచేసుకొని 101 సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా గ్రామాల్లో, పట్టణాల్లో వార్డులో సీపీఐ పతాకాలను ఆవిష్కరించడం, నరేంద్రమోడీ అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రతినబూనుతూ భారీస్థాయిలో ప్రదర్శనలు, సభలు, సమావేశాలు నిర్వహించబోతున్నట్టు తెలిపారు. 5 లక్షల మంది పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులతో ఖమ్మంలో శతవార్షిక బహిరంగ సభ నిర్వహించోబతున్నట్టు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం దెగ్గర నుంచి, నివేశన స్థలాల సాధన కోసం విరోచితంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకిఅజయ్ కుమార్ ఉందని గుర్తు చేశారు.

## నందిగామ ఎం ఈ ఓ పద్మ కి అర్జీ ఇచ్చిన రి.నెం: హెచ్-92 సిఐటియుఅనుబంధసంఘం




**నందిగామ డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్**

ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో స్మార్ట్ కిచెన్ ల పేరుతో ఈ పథకాన్ని ప్రైవేట్ వారికి అప్పగించాలనే ఆలోచనలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరుతూ.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక నిర్వహణ నుండి తప్పుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ప్రభుత్వ బాధ్యత లేకుండా ప్రైవేట్ సంస్థలకు పథకం అప్పగించడం వల్ల, స్మార్ట్ కిచెన్ల వల్ల ఒకచోట వంట చేసి ఇతర ప్రాంతాల్లోని స్కూళ్ళకు బాక్సో ఆహార పదార్థాలు పంపించడం వల్ల పిల్లలు వేడి వేడి ఆహారానికి దూరమౌతారు. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథక నిధులను ప్రైవేట్, స్వచ్ఛంధ సంస్థలకు చెల్లిస్తారు, అంతేకాక ఇప్పటి దాకా ఈ పథకంలో సేవలందిస్తున్న నిరుపేదలైన పేద మహిళలుగా ఉన్నవారు ఉపాధిని కోల్పోతారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో వంట షెడ్లను శాశ్వత ప్రాతిపదికన నిర్మించి, ఒక్కొక్క విద్యార్థికి కనీసం రూ. 20/-ల చొప్పున మెనూ చార్జీలు కేటాయించి, స్థానికంగా కార్మికులే వంట చేసి పిల్లలకు ఆహారాన్ని అందించాలని, స్మార్ట్ కిచెన్ల పేరుతో ప్రైవేట్ సంస్థలకు పథకాన్ని అప్పగించే ఆలోచలను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ జిల్లా కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నది.ఇప్పటికే ప్రైవేటు సంస్థలైన అక్షయ పాత్ర, ఇస్కాన్ వంటి ప్రైవేటు సంస్థలు నిర్వహిస్తున్న చోట పిల్లలు చల్లారి పోయిన చప్పిటి భోజనం తినలేకపడేస్తున్నారు. విశాఖ, తూర్పుగోదావరి, తిరుపతి, నెల్లూరు, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో ఇస్కాన్, అక్షయపాత్ర వంటి సంస్థలు తయారుచేస్తున్న ఆహారం నాసిరకంగా ఉండటమేకాక, ఉల్లి, వెల్లులి లేకపోవడం, ఉప్పు, కారాలు తక్కువ ఉండటం వల్ల ఆ భోజనం చప్పగా ఉంటున్నది. పిల్లలు ఆ భోజనం తినకపోవడంతో చెత్త కుప్పలలో పడేస్తున్నారు. మంగళగిరిలో పందుల పెంపకందారులు ఈ ఆహారాన్ని పందులకు ఆహారం పెట్టడం కోసం తీసుకువెళు తున్నారు. సుప్రీంకోర్టు సహితం పాఠశాలల్లోనే వేడివేడిగా పిల్లలకు ఆహారం వండి పెట్టాలని చెప్పింది. సుప్రీంకోర్టు ఆదేశాలను మన రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తూ స్మార్ట్ కిచెన్లను తీసుకువచ్చే విధానాన్ని ఉపసంహరించుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా కిచెన్ షెడ్లు లేని పాఠశాలలో కిచెన్ షెడ్లు నిర్మించాలని, పథకం అమలుకు మౌలిక సౌకర్యాలు (మంచినీరు, గౌజులు, మాస్కులు, యాప్రాన్) కల్పించాలని, పథకం నిర్వహిస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కనీసం రూ.10,000/- ల వేతనం ఇవ్వాలని, ధరల పెరుగుదలకు అనుగుణంగా ఒక్కొక్క విద్యార్థికి రూ.20/-లు మెనూ చార్జీలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ జిల్లా కమిటి ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ కార్యదర్శి కె.గోపాల్, సుశీల, తులసమ్మ, దుర్గ, మోలాబి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడు అదృశ్యంపై కేసు నమోదు



**యడ్లపాడు డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్**

పోలీస్‌స్టేషన్‌లో కార్మికుడి మిస్సింగ్ కేసు నమోదైంది. ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం..నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామానికి చెందిన నామెపల్లి బ్రహ్మం తన కుమారుడు మహంకాళేశ్వరరావు(26) గత నెల 23వ తేదీ ఉదయం నుండి కనిపించకుండా పోయినట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని,మండలంలోని బోయపాలెం వద్ద ఉన్న బాబాస్టోన్ క్రషర్స్‌లో పనిచేసే మహంకాశేశ్వరరావు రోజు మాదిరిగానే గత నెల 23వ తేదీన ఉదయం ఇంటి నుండి వెళ్లాడని, తాను ఫోన్ చేసిన సమయంలో క్రషర్స్‌లోనే ఉన్నానంటూ కోపంగా సమాధానమిచ్చి కట్ చేసి ఆ తర్వాత లిఫ్ట్ చేయలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో తాను బాబా క్రషర్ వద్దకెళ్లి విచారించగా 11 గంటల వరకు క్రషర్స్‌లో ఉన్నాడని, ఆ తర్వాత బయటకు వెళ్లి తిరిగి రాలేదని అక్కడి సిబ్బంది చెప్పడం జరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యులు గ్రామంలో, బంధువుల వద్ద, పరిసర ప్రాంతాల్లో వెతికినా అతని ఆచూకీ లభించక పోవడంతో పోలీసులను ఆశ్రయించారు. బ్రహ్మం ఫిర్యాదుతో మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ టి శివరామకృష్ణ వెల్లడించారు. మహంకాళేశ్వరరావు గురించి ఆచూకీ తెలిసిన వారు యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

## దేవాలయాల భూములను, కోనేరులను ఆక్రమణ చెరనుండి కాపాడండి



**నందిగామ డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్**

బిజెపి నందిగామ పట్టణ అధ్యక్షులు మునగంటి కామేశ్వరరావు నందిగామ శివాలయం భూములను ఆక్రమించుకున్నటువంటి వారి చెరనుంచి విడిపించాలని రామలింగేశ్వర స్వామి వారి కోనేరుని ఆక్రమణదారుల చర నుంచి విడిపించి శుభ్రం చేసి స్వామివారి జలవిహారానికి ఏర్పాటు చేయాలని రేపు ఫిబ్రవరిలో జరగబోయే పౌర్ణమి తిరునాళ్లకి స్వామివారిని అంత్రలయం అమ్మవారి ఆలయం వీరభద్రుని ఆలయం గర్భగుడిని రథాన్ని రెడీ చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కోరుతూ నందిగామ శివాలయం సురేష్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా చైర్మన్ రాఘవ కుమార్ తమ పూర్వీకులు చేసినటువంటి దానధర్మాలు దేవుడికి ఉపయోగపడేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్,అసెంబ్లీ నియోజకవర్గ మాజీ కన్వీనర్ శ్రీ తొర్లికొండ సీతారామయ్య, అశోక్,శివాలయంసుధీర్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా మైనింగ్ అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరపాలి సిపిఐ

### సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు సిద్ధిగల శ్రీనివాసులు

జిల్లా మైనింగ్ శాఖలో నెలకొన్న అవ్యవస్థలు, అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై అధికారులు నిర్లక్ష్యంగా, వ్యవహరిస్తున్నారని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, అన్నారు, బుధవారం స్థానిక సిపిఐ రాయచోటి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ, అక్రమంగా తరలిస్తున్న, మట్టి, ఇసుక, మరియు రాయి తవ్వకాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం వాటిల్లుతున్నా అధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడం బాధాకరం.అక్రమ మైనింగ్‌పై వెంటనే ప్రత్యేక విచారణ కమిటీను ఏర్పాటు చేసి, మైనింగ్ అధికారుల నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలపై పారదర్శకమైన దర్యాప్తు జరిపి బాధ్యులను సస్పెండ్ చేయాలి. గ్రామాల వద్ద రాత్రివేళ జరుగుతున్న అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు పోలీసు%-%మైన్ శాఖ సంయుక్త దళాలను ఏర్పాటు చేయాలి. అక్రమ మైనింగ్ వల్ల పాడైపోయిన రహదారులు, నీటి వనరులు, వ్యవసాయ భూములను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలి. ప్రజలకు నష్టం కలిగించే మైనింగ్ అనుమతులను రద్దు చేసి, స్థానిక ప్రజల అభిప్రాయం తీసుకునే విధానాన్ని అమలు చేయాలి.జిల్లా ప్రజలు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందించకపోవడం మైనింగ్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జగన్ బాబు, పి ఆంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు

## స్క్రబ్ టైఫస్ జ్వరాలతో ఆందోళన చెందనక్కర్లేదు

- చిన్న నల్లమచ్చ శరీరం పై గుర్తిస్తే వెంటనే వైద్యులను సంపాదించండి
- వర్షకాలంలో కిటకాల వలనే జ్వరాలు వ్యాపించే అవకాశం
- ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- గాదెవారిపల్లి పి.హెచ్. సి మీడియా సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ ఎం. విజయ్ నాయక్

**డిసెంబర్ 3 కారంపూడి (లక్ష్యం న్యూస్)**

స్క్రబ్ టైఫస్ జ్వరాల పట్ల ఆందోళన చెందవలసిన అవసరం లేదని శరీరం పై చిన్న నల్లమచ్చ గుర్తిస్తే వైద్యులను వెంటనే సంప్రదించాలని ఈ వ్యాధికి సంబంధించి మందులు కూడా అందుబాటులో ఉన్నాయని గాదెవారిపల్లి పి.హెచ్.సి వైద్య అధికారి డాక్టర్. ఎం. విజయ్ నాయక్ అన్నారు. బుధవారం గాదెవారిపల్లిలో అయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ వర్షాకాలంలో ఎక్కువగా చిగ్గర్ మైట్( కిటకం ) ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఈ జ్వరాలను అరికట్టాలంటే ముందుగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని చేతులు కాళ్లు పూర్తిగా కప్పే దుస్తులను ధరించాలని ఎవరైనా మూడు



రోజుల వరకు జ్వరం వచ్చి తగ్గకుంటే రక్తపరీక్షల ద్వారా జరిగే మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాల మాదిరిగానే స్క్రబ్ టైఫస్ ను కూడా గుర్తించవచ్చని అయన అన్నారు. అలాగే చిన్న నల్లమచ్చ దద్దురు మాదిరిగా శరీరం పై కనిపించి, కండరాల నొప్పులు, జ్వరం వచ్చినట్లు అయితే అటువంటి లక్షణాలు గల వారు వెంటనే వైద్యుని సంప్రదించలని అయన కోరారు. ఈ జ్వరాలకు సంబంధించి కొన్ని కేసులలో నల్లమచ్చ కనపడకపోవచ్చని అయన అన్నారు. వర్షకాలంలో ఈ జ్వరాలు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయని దట్టమైన చెట్లు వ్యవసాయ భూముల పక్కన నివసించే వారి పై దీని ప్రభావం అధికంగా ఉంటుందని ముఖ్యంగా రాత్రి సమయాలలో ఈ పురుగులు మనుషులను కూడుతుంటాయని వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని అయన సూచించారు. ఈ వ్యాధికి సంబంధించి మందులు ఆరోగ్య కేంద్రాలలో, ఉపకేంద్రాలలో అందుబాటులో ఉంటాయని ఎవరికైనా ఈ లక్షణాలు ఉంటే డాక్సీసైక్లిన్, అజిత్రోమైసిన్ మాత్రలతో ప్రథమ చికిత్స పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరూ జాగ్రత్తగా ఉండి తమ తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని ముఖ్యంగా పొలం పనులకు వెళ్లే వారు రబ్బర్ తో తయారు చేసిన షూ ధరిస్తే మంచిదని దీనివలన కిటకాల కాటు నుంచి రక్షణ పొందవచ్చని అయన అన్నారు. ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు పి హెచ్ సి పరిధిలోని గ్రామాలలో పర్యటించి ఎవరైనా జ్వరాల బారిన పడితే వారిని గుర్తించి వారి సమాచారాన్ని పి.హెచ్. సి కి తెలియజేయాలని ఈ సందర్భంగా అయన సూచించారు.

## రైతులకు భరోసా కేంద్రాలు - ఎమ్మెల్యే ఎం. ఎం. కొండయ్య

**చీరాల డిసెంబర్ 3 (లక్ష్యం న్యూస్)**



రైతు సమస్యల తక్షణ పరిష్కారానికి రైతు భరోసా కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. బుధవారం చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలం పాపాయిపాలెం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రైతన్న మీకోసం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొండయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం సదస్సులో రైతులకు వివిధ అంశాలపై అవగాహన పెంపొందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు పాల్గొని రైతుల సమస్యలను పూర్తిగా విని వాటికి అప్పటికప్పుడే పరిష్కారాలను అందిస్తున్నారన్నారు. పంటల భీమా, పెట్టుబడి సాయం, రైతు శ్రేయస్సు పథకాలు, రైతులకు ఎలా అండగా ఉంటున్నాయో వివరించారు. కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి మద్దులూరి గౌరీ అమర్నాథ్, ఏ ఎం సి చైర్మన్ కౌతవరపు జనార్ధన్, చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, పాపాయిపాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు పులి వెంకటనారాయణ, అధికారులు, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ పట్టణ ఉపాధ్యక్షులుగా అడుసుమల్లి వెంకటేశ్వర్లు



**చిలకలూరిపేట డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్**

నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ ఆదేశాల మేరకు పట్టణ ప్రధాన కార్యదర్శి సింగరేసు పోలయ్య చేతుల మీదుగా అడుసమల్లి వెంకటేశ్వర్లుకుబిజెపి పట్టణ ఉపాధ్యక్షులుగా నియామక పత్రం అందజేశారు.అడుసుమల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ నియమావళి ప్రకారం నడుచుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి సింగిరేసు పోలయ్య, పల్నాడు జిల్లాఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు,పట్టణ మీడియా ఇంచార్జ్ రావికింది రామకృష్ణ మైనార్టీ మోర్చా అధ్యక్షులు మాబు సుభాని బిజెపి నాయకులు రాయుడు,కోట చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి



**గుంటూరు డిసెంబర్ 3 (లక్ష్యం న్యూస్)** నిరుద్యోగుల కోసం ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి ,నైపుణ్య అభివృద్ధి సంస్థనిర్వహించే మెగా జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్సారియా కోరారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని, డిప్యూటీ మేయర్ సజల నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులతో కలిసి పొన్నూరు రోడ్లోని ముస్లిం కళాశాలలో ,మెగా జాబ్ మేళా ను ఆమె ప్రారంభించారు. జాబ్ మేళాలోని వివిధ కంపెనీ ప్రతినిధులు నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడారు .నిరుద్యోగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఉపాధి శిక్షణ ,ఉద్యోగ అవకాశాల కల్పన నిర్వహిస్తుందన్నారు. అలాగే వివిధ కార్పొరేట్ ,ప్రైవేట్ సంస్థలతో చర్చించి ఆయా కంపెనీలలో గల ఉద్యోగ ఖాళీలను జాబ్ మేళాల ద్వారా భర్తీ చేయడం జరుగుతుందన్నారు .10వ తరగతి నుండి పీజీ వరకు, ఐటిఐ నుండి ఎంటెక్ వరకు కోర్సులు పూర్తిచేసిన నిరుద్యోగ యువత ఈ మేళాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే వ్యాపార సేల్స్ రంగంలో ఉద్యోగ అవకాశాలను కూడా అందిపుచ్చుకోవాలని కలెక్టర్ అన్స రియా ,ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ కోరారు.

# మేరీ అనాధ ఆశ్రమ భవన నిర్మాణానికి కట్టా భవాని శంకర్ రెడ్డి ఆర్థిక చేయూత.



**లక్ష్యం న్యూస్( నాయుడుపేట )డిసెంబర్03**
తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని సంజయ్య గాంధీ కాలనీలో ఉన్న మేరీ వృద్ధ అనాధాశ్రమ భవన నిర్మాణానికి మేనకూరులో ఉన్న హర్ష పెట్రోలియమ్స్ అధినేత వైసీపీ సీనియర్ నాయకులు కట్టా భవాని శంకర్ రెడ్డి ఆర్థిక చేయూతనందించారు.బుధవారం అనాధాశ్రమ నిర్వాహకులు సునీత బెన్నీకి 10వేలు రూపాయలు చెక్కు రూపంలో నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు సునీతా బెన్నీ కట్టా భవాని శంకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొల్లిపర నూతన ఎస్సైగా ఎన్ సి ప్రసాద్...



**కొల్లిపర డిసెంబర్ 03 (లక్ష్యం న్యూస్)**
కొల్లిపర నూతన ఎస్సైగా ఎన్ సి ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు కొల్లిపర ఎస్సై గా పనిచేసిన పి కోటేశ్వరరావు బదిలీ మీద వెళ్లిపోయారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై కొల్లిపర పోలీస్ స్టేషన్లో పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ప్రసాద్ కు సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదు అని తెలిపారు. మండల పరిధిలో కోడిపందాలు, పేకాట, బిళ్ళ ఆటలు లాంటి మొదలగు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై తక్షణమే తగుచర్య తీసుకుంటాము అని తెలిపారు. స్టేషన్ పరిధిలోని ఏమైనా పెండింగ్ కేసులను ఉన్నట్లయితే వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. పరిసర ప్రాంత గ్రామాలలో ఎటువంటి అసంఘిక కార్యకలాపాలు జరిగిన మీరు నాకు తెలియపరచినట్లయితే తక్షణమే చర్యలు తీసుకుంటామని, వివరాలు తెలియ పరచిన వారిని గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అలాగే కొల్లిపర మండల కేంద్రంలో, పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సంబంధించినటువంటి ఇబ్బందులు ఉన్నాగాని తక్షణమే చర్యలు తీసుకుంటామని, అలాగే మండలంలోని చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రాంత ప్రజలు మీకు తెలిసినటువంటి ఎటువంటి ఆసంఘీక కార్యకలాపాల గురించైనా సరే వివరాలు తెలియపరచి సహకరించవలసినదిగా తెలిపారు

# విశాఖలో రోడ్డు ప్రమాదంలో 'పబ్లిక్ స్పీచ్' ఎడిటర్ సుంకర రాజా దుర్మరణం




**విశాఖపట్నం, డిసెంబరు 03(లక్ష్యం న్యూస్)**
విశాఖ మీడియాలో తీరని విషాదం చోటుచేసుకుంది. సీనియర్ జర్నలిస్ట్, 'పబ్లిక్ స్పీచ్' పత్రిక ఎడిటర్, మృదుస్వభావి సుంకర రాజా అకాల మరణం జర్నలిస్ట్ లోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. నిత్యం వార్తల అన్వేషణలో ఉండే ఆయన, తానే ఒక విషాద వార్తగా మారి తోటి జర్నలిస్ట్ మిత్రులను శోకసంద్రంలో ముంచేసారు.బుధవారం ఉదయం తూర్పు నౌకాదళం నిర్వహించిన 'నేవీ డే' ప్రెస్ మీట్‌ను కవర్ చేయడానికి సుంకర రాజా ఎంతో ఉత్సాహంగా వచ్చారు. విధి నిర్వహణలో నిమగ్నమై, తోటి జర్నలిస్టులతో ఆప్యాయంగా గడిపారు. ప్రెస్ మీట్ ముగిసిన అనంతరం, ఇదే తన చివరి అసైన్‌మెంట్ అవుతుందని, తోటి వారికి అదే ఆఖరి చూపు అవుతుందని ఎవరూ ఊహించలేదు.విధి నిర్వహణ ముగించుకుని, రామాటాకీస్ రోడ్డులోని తన ఇంటికి నడిచి వెళ్తుండగా మృత్యువు కారు రూపంలో దూసుకొచ్చింది. వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో రాజా ప్రాణాలు కోల్పోయారు. ఇంటికి చేరాల్సిన మనిషి.. అనంతలోకాలకు వెళ్లిపోవడం ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది.సుంకర రాజా 'పబ్లిక్ స్పీచ్' పత్రికకు ఎడిటర్‌గా వ్యవహరిస్తూనే, అదే పేరుతో డిజిటల్ ఛానల్‌ను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. గతంలో ఆయన 'రాజ్ న్యూస్' కంట్రిబ్యూటర్‌గా కూడా పనిచేశారు. రాజా కేవలం జర్నలిస్ట్ మాత్రమే కాదు, మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి. ఆయన చిరునవ్వు, స్నేహపూర్వక పలకరింపులు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.ఈ కష్ట సమయంలో సుంకర రాజా కుటుంబానికి విశాఖ జర్నలిస్టులందరి తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుందాం.

# మీ సేవలు భేష్!

- ఇందిరానగర్ అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిస్తా ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణితో ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్
- మంత్రి నారా లోకేష్ ను కలిసిన డాక్టర్ అనూష

**మంగళగిరి డిసెంబర్ 03 ( లక్ష్యం న్యూస్)**
రోగులకు మీరందించే సేవలు ఎంతో అభినందనీయం అంటూ మానవ వనరులు, ఐటీ, విద్య శాఖల మంత్రి స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ డాక్టర్ అనూషను ప్రశంసించారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి గణపతనగర్ లోని ఇందిరానగర్ అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ పరుచూరి అనూష తన తండ్రి నరసింహా మూర్తితో కలిసి మంగళవారం సాయంత్రం ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఆరోగ్య కేంద్రానికి జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు (నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్) ఎన్కాస్ సర్టిఫికెట్, శుభ్రతను పాటించడంలో స్వచ్ఛాంధ్ర లో భాగంగా ఉత్తమ స్వచ్ఛ ఆసుపత్రి అవార్డులు సొంతమయ్యాయి. డాక్టర్ అనూష కృషి ఫలితంగా ఆయా అవార్డులు లభించడం పట్ల మంత్రి లోకేష్



ఆమెను అభినందిస్తూ, సిబ్బందిని ఎలా ప్రేరేపిస్తారని అడిగారు. రోగులతో మాట్లాడే విధానంతో వారికి సగం జబ్బు నయమవుతుందని, ఈ క్రమంలో వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ అనూష మంత్రికి తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలపై మంత్రి ఆరా తీయగా, స్క్రీనింగ్ పరీక్షల ద్వారా బాధితుల్లో వ్యాధి లక్షణాలను గుర్తించి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆమె మంత్రికి తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా పేస్ మేకర్, బైపాస్ సర్జరీలు నిర్వహించిన సమాచారాన్ని ఆమె మంత్రికి వివరించారు. వ్యక్తిగత జీవితంలో డాక్టర్ అనూష ఎదుర్కొన్న ఒడిదుడుకులను అడిగి తెలుసుకున్న మంత్రి లోకేష్ ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన చిత్రాలను, పత్రికల్లో ప్రచురితమైన కథనాలను ఆసక్తిగా తిలకించారు. ఆసుపత్రి అభివృద్ధికి దాతలు విశేషంగా సహకరిస్తున్నారని డాక్టర్ అనూష మంత్రికి తెలిపారు. త్వరలోనే ఆరోగ్య కేంద్రాన్ని కచ్చితంగా సందర్శిస్తానని మంత్రి తెలిపారని డాక్టర్ అనూష పేర్కొన్నారు.

**మంత్రి లోకేష్ ఆప్యాయంగా పలకరించిన తీరు మర్చిపోలేను**

మంత్రి నారా లోకేష్ తనను ఆప్యాయంగా పలకరించిన తీరును మర్చిపోలేనని డాక్టర్ అనూష తెలిపారు. బిజీ షెడ్యూల్ లోనూ, తనకు సమయాన్ని కేటాయించి, రోగులకు అందించే సేవలు, ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను గురించి ఎంతో ఓపిగ్గా అడిగి తెలుసుకున్నారని డాక్టర్ అనూష వివరించారు.

# రైతన్నా మీకోసం పంచ సూత్రాలతో లాభసాటి సాగు

- రైతు సేవా కేంద్రంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రయోగాత్మక పంటలు పరిశీలన

**ఘంటసాల: డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్**
రైతన్నా మీకోసం పంచ సూత్రాలు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుతాయని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం ఘంటసాలలోని రైతు సేవా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. సీఎం చంద్రబాబు నిర్వహించిన రైతన్నా మీ కోసం సభ లైవ్ తిలకించారు. రైతులతో మాట్లాడి వారికి ఈ కార్యక్రమం ప్రయోజనాలు వివరించారు. వ్యవసాయం లాభసాటిగా మార్చటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు పండించిన ధాన్యం ప్రకృతి విపత్తుల బారిన పడకుండా నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వేగవంతం చేశామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికి 18,673 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 43.14 కోట్లు రైతులకు చెల్లించినట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులను ఆఫ్ లైన్, ఆన్లైన్ పేరుతో నానా ఇబ్బందులు పెట్టడమే కాకుండా, ఏకంగా రూ.16వేల కోట్లు బకాయి పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం వైసీపీ రైతులకు పెట్టిన అప్పు తీర్చటంతో పాటు గత రెండేళ్లుగా ధాన్యం సొమ్ము 24 గంటల్లో చెల్లించి రైతు పక్షపాత ప్రభుత్వంగా పని చేస్తోందన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తెచ్చి సాగు సులభతరం చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఎదురైన నష్టాలు పునరావృతం కాకుండా కూటమి ప్రభుత్వం అనునిత్యం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. రైతన్నా మీ కోసం కార్యక్రమం ద్వారా రైతులకు సాగునీరు మొదలుకుని మార్కెట్ వరకూ భరోసా ఇస్తోందన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటునిస్తోందన్నారు. గత ప్రభుత్వం అమూల్ సంస్థను తెచ్చి గ్రామీణ పాల ఉత్పత్తిదారుల సంఘాలను ఇబ్బంది పెడితే కూటమి ప్రభుత్వం పంటతో పాటు పాడిని కూడా ప్రోత్సహిస్తూ వ్యవసాయం లాభసాటిగా మార్చుతోందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషి విజ్ఞాన కేంద్రం సందర్శించారు. కేవీకేలో ప్రయోగాత్మక, నూతన, సేంద్రీయ విధానాల్లో సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. కేవీకే కో-ఆర్డినేటర్ డాక్టర్ డీ.సుధారాణి తమ ప్రాంగణంలో



చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులతో మాట్లాడి వారిని అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరి బాబు, డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, బీజేపీ మండల అధ్యక్షులు తాళ్లూరి ఫణి హరిప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాడికొండ చిన్నా, ఏఎంసీ డైరెక్టర్ కోలపల్లి శ్రీవర్ష, తహసీల్దార్ విజయప్రసాద్, ఏఓ అనూష, వీఏఏలు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

# నరసరావుపేట ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి నిధులు ఇవ్వండి

- **వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**
- **ఆయుష్ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంది**
- **100 పడకల మథర్ అండ్ చైల్డ్ కొత్త భవన నిర్మాణానికి ప్రతిపాదన**

**నరసరావుపేట డిసెంబర్ 03 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ ను కలిసి నరసరావుపేట ఏరియా హాస్పిటల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మూడు ముఖ్యమైన అభ్యర్థన లేఖలు అందించారు. పల్నాడు జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్న ఉద్దేశంతో ఈ లేఖలు అందించినట్లు తెలుస్తోంది. నూతన 100 పడకల మథర్ అండ్ చైల్డ్ హాస్పటల్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. పల్నాడు జిల్లాలో ఆయుర్వేదం,



హెూమియోపతి సహా సాంప్రదాయ వైద్య విధానాలకు గిరకి పెరుగుతోందని, జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో "ఆయుష్ ఆరోగ్య కేంద్రం " ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కేంద్రం ద్వారా నివారణ, చికిత్స, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు నిర్వహించే అవకాశం ఉంటుందని, జాతీయ ఆయుష్ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని ఆయన తెలిపారు. అవసరమైన అడ్మినిస్ట్రేటివ్, ఆర్థిక అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అలాగే హాస్పటల్లో 200 ఉన్న బెడ్స్ ని 350 బెట్స్ గా అప్గ్రేడ్ చేసి ఉన్నదానికి పరిపాలన అనుమతులు ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ త్వరితగతిన అన్ని అనుమతులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. త్వరలో నరసరావుపేట ఏరియా వైద్యశాలను సందర్శించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ మూడు అభ్యర్థనలు నెరవేరితే నరసరావుపేట నియోజకవర్గంలో వైద్య సేవలు గణనీయంగా మెరుగుపడతాయని, ముఖ్యంగా గ్రామీణ, పేద ప్రజలకు మరింత ఉపయోగపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఇతరులను ప్రేమించటమే నిజమైన క్రిస్మస్.

## - దైవ సేవకులు పాస్టర్ వి ఇమ్మానుయేల్.

**కర్లపాలెం డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్.**
ఆపదలో ఉన్న ఇతరులను ఆదుకొని వారికి ఏసుక్రీస్తు చూపిన ప్రేమను పంచటమే నిజమైన క్రిస్మస్ అని దైవ సేవకులు విన్నకోట ఇమ్మాన్యుయేల్ స్పష్టం చేశారు. కర్లపాలెం మండలం నర్రావారిపాలెం పెనుయేలు ప్రార్థన మందిరంలో బుధవారం దైవ సేవకుల క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దైవ సేవకులు విన్నకోట ఇమ్మానుయేలు మాట్లాడుతూ ఈ లోకంలో యేసు క్రీస్తు మానవాళిగా జన్మించి మనుషులను సన్మార్గంలో నడిపించడానికి తన ప్రాణాన్ని సైతం అర్పించారన్నారు. ఆపదలో ఉన్న మన తోటి వారిని ఆదుకున్నప్పుడే క్రీస్తు చూపించిన బాట నెరవేరుతుంది అన్నారు. అనంతరం ఈ సమావేశానికి పాల్గొన్న పాస్టర్ పాముల వినోద్, జీ.స్వర్ణనరాజ్, బి. రవికుమార్ దైవ సేవకులకు వాక్యపదేశం చేశారు. అనంతరం దైవ సేవకులకు నూతన వస్త్రాలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుయేలు ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ కాగిత డేవిడ్, పాస్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు



ప్రార్థన మందిరం లోని వారికి నూతన వస్త్రాలు అందిస్తున్న ఫాస్టర్ లు.

# శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ను సన్మానించిన రాధా రంగా మిత్రమండలి సభ్యులు





**చిలకలూరిపేట డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్**
కూటమి లోకి విచ్చేసిన సందర్భంగా మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు %ఉ% జనసేన పార్టీ నాయకులు అచ్చుకోల మురళీకృష్ణ, మిత్రమండలి సభ్యులుదుశ్శాలువాలతో ఘనంగా సత్కరించరు.
రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు మురళి మాట్లాడుతూ శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మన కూటమి పార్టీలోకి చేరినందున వారిని అభినందిస్తున్నామన్నారు. రాధా రంగా మిత్రమండలి తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నాము ఇకనుండి కూడా చేసే సేవా కార్యక్రమాల్లో మర్రి రాజశేఖర్ అన్న సహాయ సహకారాలతోటి వారి ఆశీస్సులు అండదండలు ఈ మిత్రమండలికి ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ రాధా రంగా మిత్రమండలిలో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల వారిని అన్ని కులాల వారిని సభ్యులుగా చేర్చుకోవడం ఎంతో అభినందనీయమన్నారు.రాజకీయ పార్టీలు గాని, స్వచ్ఛంద సంస్థలు గాని, మిత్రమండలి గాని ఏదైనా మరేదైనా కానీ ప్రజలకు సేవ చేసేందుకే అందరం ఉన్నాం. దాని కోసమే ఏ సంస్థ ని స్థాపించినా. రాధా రంగా మిత్రమండలి తోటి మన అచ్చుకోల మురళి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో తనకు ఉన్నటువంటి ఆర్థిక వనరులతో ప్రజలకు సేవ చేస్తూ అందరికీ అండగా ఉండటం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా ముందు ముందు కూడా ఇలాగే సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. అందరం కూడా కూటమి లోనే ఉన్నాం కాబట్టి అందరం కలిసి పని చేద్దాం ప్రజలకు మెరుగైన సేవలను అందించేలా కృషి చేద్దామని ఈ విషయంలో మిత్రుడు మురళీ కి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తోట శ్రీనివాసరావు,గనిమిశెట్టి శ్రీనివాసరావు,మిత్ర మండలి సభ్యులు తోట శ్రీనివాసరావు, తోట మారుతీ రావు, ఆవుల శివశంకర్,దేవిశెట్టి బాలకృష్ణ, మెట్టు శేషగిరి, తోట కిషోర్, తోట సతీష్,తన్నీరు వీరయ్య, గుజ్జర్ల శీను, ఈదుపల్లి బుజ్జి, అల్లడి హరిబాబు, పుల్లకూర లక్ష్మి, పొన్నూరు శివ, ముప్పల ఏసోబు, యడ్ల జాన్ తదితరులున్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక


గురువారం 4-12-2025

# కొమ్మమూరు కాలువపై కుతంత్రం

- రెండు లక్షల ఎకరాల సేద్యం ప్రశ్నార్ధకం.
- లక్షలాది ప్రజల త్రాగునీరు కలుషితం.
- ఎత్తిపోతల నిర్మాణం వద్దంటూ రైతుల ఆందోళనలు .
- ఒకరి కోసం లక్షలాది ప్రజల బ్రతుకులు బుగ్గిపాలు చేయవద్దని విన్నపం.
-ప్రభుత్వం పెడచెవిన పెడితే రైతోద్యమం తప్పదు.

**(చీరాల) కారంచేడు, పర్చూరు, డిసెంబర్ 3 (లక్ష్యం న్యూస్)** .. కొమ్మ మూరి కాలవపై చినకాకుమాను ప్రాంతంలో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం పై దిగువ ప్రాంత ప్రజలు రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ ప్రాంతానికి త్రాగునీరు కలుషితమవుతుందనీ, సాగునీరు అందక పంట భూములు బీడు భూములుగా మారుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ..




ఈ సర్కిల్ ఉన్న ప్రాంతంలోనే నిర్మించాలనుకుంటున్న ఎత్తిపోతల పథకం

**వివారాల్లోకి వెళితే...**

**ఉపోద్ఘాతం:**
లక్షలాది ప్రజల తాగునీరు కలుషితం అవ్వనుందా.. రెండు లక్షల పైచిలుకు పంట భూముల భవిత అగమ్య గోచరంగా మారనుందా... అనే అంశంపై ప్రాథమిక సూత్రాలు...

**ప్రాథమిక సూత్రం 1 ..** నదుల నుండి ఏర్పాటు చేసిన కాలువలు త్రాగునీటిని సాగునీటిని కూడా అందిస్తాయి.., వాగులు మాత్రం పంట పొలాల నుండి వెలువడే వ్యర్థ జలాలు కలసి డ్రైన్లుగా ఏర్పడి, వాగులుగా మారి సముద్రంలో కలుస్తాయి. అంటే కాలువలు మంచినీటి ప్రవాహాలైతే వాగులు మురుగునీటి ప్రవాహాలు. అంటే వ్యర్థాలు కలుషితాలతో కూడిన ప్రవాహాలు.ఇది ఒక ప్రాథమిక సూత్రం.
నదుల నుండి ఏర్పాటు చేసిన కాలువలు ఎన్నో వందల గ్రామాలకు త్రాగునీరునీ, లక్షల ఎకరాలకు సాగునీరుని అందిస్తాయనేది నిర్వివాదాంశం.

**ప్రాథమిక సూత్రం 2 ..,**
పంట కాలువలు నిర్ణీతమైన పరిమాణంతో ప్రవహిస్తేనే ఆ కాలువ పై ఆధారపడిన ఆఖరి సాగు భూములకు నీరు అందుతుంది. ఉదాహరణకు బకింగ్ హామ్ కెనాల్ లేదా కొమ్మమూరు కాలువ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందాలంటే, కొమ్మ మూరి కాలువ ఏడు అడుగుల మేర పరిమాణంలో ప్రవహించాల్సి ఉంటుంది. అప్పుడే ఆయుకట్టు ఆఖరి భూములకు నీరు అందుతుంది అనేది నిర్వివాదం. కానీ ప్రస్తుతం ఆ కొమ్మమూరు కాలువ నీటి ప్రవాహం దశాబ్ద కాలంగా ఐదు అడుగులకు మించి ప్రవహించటం లేదు. అంటే కొమ్మమూరు కాలువ పై ఆధారపడిన చివరి భూములకు నీరు అందటం లేదనేది కాదనలేని సత్యం. అంటే సాగునీరుకై ప్రవహించే కాలువలు నిర్ణీత పరిధికి కట్టుబడి నీటి ప్రవాహం ఉండాల్సి ఉంటుందనేది రెండవ ప్రాథమిక సూత్రం.

**ప్రాథమిక సూత్రం 3 ..,**
త్రాగునీరు సాగునీరు కోసం అంటే బహుళార్థ సార్ధకతకై ఏర్పాటు చేసిన పంట కాలువల మిగుల జలాలు
ఏ డ్రైన్ లలో కలిసినా ఎటువంటి నష్టం వాటిల్లదు. ఇది నిఖార్సైన నిజం.. అదే డ్రైయిన్ వాటర్ పంట కాలువల లో కలిస్తేనో, లేదా కలిపితేనో జరిగే అనర్థం వర్ణించనలవి కానిది. ఎందుకంటే డ్రైన్లలోని వ్యర్థాలతో కూడిన కలుషితమైన నీరు అనేక రసాయనాలతో మిళితమై ఉండటంతో ప్రజల ఆరోగ్యం మీద అత్యంత దుష్ప్రభావాన్ని చూపుతుంది. కనుకనే డ్రెయిన్ లేదా కలుషిత వ్యర్థాలతో ప్రవహించే వాగుల జలాలను మంచినీటి కాలువలలో కలపరాదనేది అత్యంత కీలకమైన ప్రాథమిక సూత్రం.
ఈ పై మూడు ప్రాథమిక సూత్రాలను ఆకళింపు చేసుకుంటేనే ఈ కథనం ద్వారా చెప్పబోయే అనర్థాలు ఏమిటో బోధపడదు...

**ఇక అసలు విషయానికొస్తే ...**
1. నల్లమడ వాగు లేదా డ్రైన్ వ్యర్థాలతోనూ, కలుషిత జలాలతోనూ ప్రవహించి సముద్రంలో కలిసే ఒక డ్రైనేజీ వ్యవస్థ.ఈ డ్రైన్ పక్కనే శవ దహనాల తంతును నిర్వహించి కాలిన కాష్టం వ్యర్థాలను ఇదే నల్లమడ డ్రైన్ లో కలపటం పరిపాటి. అలానే పితృదేవతలకు కర్మకాండలను కూడా ఇక్కడే చేస్తుంటారు
2. కొమ్మ మూరి కాలువ కృష్ణా నది నుండి త్రాగు, సాగు నీటి, జల రవాణా అవసరాల కోసం త్రవ్వబడిన ఒక మంచినీటి కాలువ.
బ్రిటిష్ వారి పాలనలో ఆ ఇంజనీర్లచే 1858-59 సంవత్సరాలలో ప్రారంభమై 1877 నాటికి నిర్మాణం పూర్తి చేసుకుంది. అప్పటి ఆ కాలవ నామధేయం బకింగ్ హామ్ కెనాల్.( ఇప్పటి కొమ్మ మూరి కాలువ) ఇది కాకినాడ సమీపం నుండి ప్రారంభమై కొల్లేరు సరస్సులో మిళితమై కృష్ణానది వరకుసాగి, మరల కృష్ణానది నుండి ప్రారంభమై నాటి మదరాసు ( నేటి చెన్నై నగరం) వరకు నిర్మించబడింది. అప్పుడు ముఖ్యంగా, త్రాగు, సాగు, అవసరాలతో పాటు జల రవాణా నిమిత్తం ఈ కాలువ నిర్మించబడింది అనేది చరిత్ర చెబుతున్న సత్యం. రాను రాను జలమార్గాలు పూర్తిగా అంతర్ధానం కావడంతో సదరు కాలువ త్రాగునీటిని, సాగునీటినీ అందిస్తూ నేటికీ వినియోగంలోనే ఉంది. కానీ రమారమి దశాబ్ద కాలం నుండి ఈ బకింగ్ హామ్ కెనాల్ లేదా కొమ్మమూరు కాలువ పూర్తి సామర్థ్యంతో ప్రవహించక, కేవలం ఐదు అడుగుల ఎత్తు మేరే నీటిని సరఫరా చేస్తూ ఆయికట్టు చివరి భూములకు సాగునీటిని సరఫరా చేయలేక కునారిల్లుతుంది. (ఈ కొమ్మమూరి కాలువను ఆధారం చేసుకుని దాదాపుగా ఒక లక్ష 25 వేల ఎకరాలు ప్రధానంగానూ, మరో 75 వేల ఎకరాలకు పైగా నామమాత్రంగాను సేద్యం చేసుకుంటున్నాయి.)
కానీ కొన్ని వందల గ్రామాల ప్రజల దాహార్తిని తీరుస్తూ ఎన్నో పట్టణాలకు సైతం త్రాగునీటినందించే ప్రధాన మంచినీటి కాలువగా విరాజిల్లుతుంది. ఇంకా చెప్పాలంటేకొమ్మమూరు కాలువ ద్వారా త్రాగునీటిని పొందే బాపట్ల, చీరాల మున్సిపాలిటీలు,కొమ్మమూరు కాలువకు ఆనుకొని, సమీపంలో ఉన్న షుమారు 88 త్రాగునీటి చెరువులు, 250 గ్రామాలకు పైగా నివసిస్తున్న లక్షలాదిమంది ప్రజలకు త్రాగునీటి వనరుగా కొమ్మమూరు కాల్వ ఉంది.

**అసలు సమస్య:**
గత కొద్ది కాలంగా ఇదే కాలువపై చినకాకుమాను ప్రాంతంలో ఓ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం నిర్మిస్తుందన్న వాదనలు వినిపించటం... దానికి తోడు నల్లమడ వాగు డ్రైయిన్ వాటర్ ని కొమ్మమూరు మంచినీటి కాలవలో కలుపుతారనే అంశం వందలాది గ్రామాల ప్రజలను కలవరపెడుతుంది. ఇకపోతే ఈ కాలువ ఆయకట్టు కింద రెండు లక్షల ఎకరాల పైచిలుకు సాగు భూమి ఉంది. ఇప్పటికే ఆయుట్టు ఆఖరి భూములకు నీరందక సతమతమవుతుంటే ఇదే కాలువపై ఎత్తిపోతల పథకం కడితే, ఆయుకట్టు పంట భూములలోని సగానికి పైగా బీడు భూములుగా మారి రైతులు మూకమ్మడి ఆత్మహత్యలు చేసుకోవడం తప్ప వేరే గత్యంతరం లేదని వాపోతున్నారు. మరొక సమస్యాత్మక అంశం ఏంటంటే నల్లమడ వాగు డ్రెయిన్ వాటర్ ను, మంచినీటి కాలువ అయిన కొమ్మమూరు కాలువలో కలిపితే వందలాది గ్రామాల ప్రజల, పదుల సంఖ్యలో పట్టణాల ప్రజల త్రాగునీరు ప్రశ్నార్థకం అవుతుంది. ఈ రెండు అంశాలు అటు రైతులను, ఇటు త్రాగునీరు పొందే గ్రామాల పట్టణాల ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది.

**మూల కారణం:**
కాకుమానుకు చెందిన ఓ పెద్ద పారిశ్రామికవేత్త
పి ఫోర్ పథకంలో భాగంగా ప్రభుత్వానికి 10 కోట్లు విరాళమిచ్చి ప్రభుత్వం నుండి మరో 23 కోట్లు పొందబోతూ తన గ్రామమైన కాకుమానుకు, త్రాగు, సాగునీరు అందించేందుకు పథకరచన చేశారని, అందుకు ప్రభుత్వం కూడా అంగీకార ముద్ర వేసిందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఎత్తిపోతల నిర్మాణంతో కొమ్మ మూరి కాలువ ప్రవాహం తగ్గుదలను పెంచేందుకు వ్యర్థాలతో నిండి పూర్తిగా కలుషితమైన నల్లమడ వాగు డ్రైన్ వాటర్ ను మంచినీటి కాలువ అయిన కొమ్మమూరు కాలువలో కలిపేందుకు ఎంతో వ్యయంతో కూడిన ప్రణాళికను సిద్ధం చేసినట్లుగా ఈ ప్రాంతంలో వాదనలు ముమ్మరంగా వినిపిస్తున్నాయి. ఈ నిర్మాణం ద్వారా పొందబోతున్న నష్టాలను ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తెలియకుండా వాస్తవాలను తొక్కి పట్టి ఈ కుతంత్రాన్ని వెనక నుండి నడిపిస్తూ తన వంతు పాత్రను పోషిస్తున్న గుంటూరు జిల్లాకు చెందిన సాగునీటి పారుదల శాఖ ఉన్నతాధికారి ప్రమేయం కీలకంగా ఉందని ప్రజలు లేదా బాధితులు పూర్తిగా నమ్ముతున్నారు. గణాంకాల పరంగా కొమ్మమూరు ప్రధాన కాలవపై 60.25 కిలోమీటర్ల వద్ద కాలవ కుడివైపు కట్టపై లిఫ్ట్ ఇరిగేషన్ను నిర్మించనున్నారనేది ప్రజల భావన. తద్వారా చిన్న కాకుమాను నుండి కాకుమాను సమీపంలోని అప్పాపురం కాల్వ వరకు 4.30 కిలోమీటర్ల పైపులైను నిర్మించి నీటిని మళ్లించాలనేది ప్రయత్నం. అదే సమయంలో అక్కడకు సమీపంలో ఉన్న నల్లమడవాగును కొమ్మమూరి కాలవకు అనుసంధానం చేసేలా మరో నిర్మాణం చేపట్టాలన్నది వినవస్తున్న వాదన. ఇలా ఇటు నుంచి అటు వైపుకు మరలా అటు నుంచి ఇటు కొమ్మ మూరి కాల్వవైపుకు నిర్మాణాలు చేసే బదులుగా, కాకుమాను ప్రక్కనే ఉన్న నల్లమడ వాగును అప్పాపురం కాలువకు అనుసంధానిస్తే కోట్లాది రూపాయల ప్రజాధనం మిగులుతుందనీ, సమయము డబ్బు ఆదా అవుతుందని ఎత్తిపోతల పథకాన్ని వ్యతిరేకిస్తున్న ప్రజలు, రైతులు అభిప్రాయపడుతున్నారు.

**రైతుల అభ్యంతరం:**

తమ పంట భూములు బీడు భూములుగా మారుతాయని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వందలాది గ్రామాలకు త్రాగునీటి వనరుగా ఉన్న కాలువలో కలుషిత వ్యర్థాలు మిళితమైతే ఆయా గ్రామాల ప్రజల త్రాగునీరు శాశ్వతంగా దూరమవుతూ దాహార్తితో లక్షలాదిమంది ప్రజలు తల్లడిల్లి పోవాల్సి ఉంటుంది.

**అభ్యర్థనలు:**
ఒక వ్యక్తి కోసమో, లేదా ఒక గ్రామం కోసమో వందలాది గ్రామాల కు చెందిన లక్షలాదిమంది ప్రజల త్రాగునీరును కలుషితం చేయటం, రెండు లక్షల పైచిలుకు ఉన్న పంట భూములకు సాగునీరు సరఫరా పూర్తిస్థాయిలో అందించకపోవడం సహేతుకం కాదు అనే అంశాన్ని పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం తగ్గిన చర్యలు చేపట్టాలని అభ్యర్థిస్తున్నారు.
ప్రజలు, రైతులు రోడ్డున పడకుండా భవిష్యత్తు వాస్తవికాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ అంశాన్ని పునరాలోచించుకోవాలని లేదంటే ప్రజలు రైతులు ఎన్నో కడగండ్లను కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని విజ్ఞాపనలు చేస్తున్నారు.

**ముగింపు**
ఈ అంశంపై రైతులు, ప్రజలు, కారంచేడు, పర్చూరు, గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని ప్రభుత్వానికి నివేదికలు అందించాలని, లేదా రైతులు, ప్రజలు సంయుక్తంగా సమస్య పరిష్కారానికై ఉద్యమించాలని మౌఖికంగా తీర్మానించాయి.

# దేశానికి రైతులే వెన్నుముక.



సమావేశం లో రైతులనుద్దేశించి మాట్లాడుతున్న ఆర్డీఓ గ్లోరియా.

కర్లపాలెం డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్.
దేశానికి రైతులే వెన్నుముక అని ,రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.మండలం లోని పేరలి గ్రామంలో రైతన్న మీకోసం వర్క్ షాప్ కార్యక్రమం ఆర్డీఓ గ్లోరియా అధ్యక్షతన పేరలి రైతు సేవా కేంద్రం లో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పి ఎమ్ కిసాన్, సున్నా వడ్డీకి రుణాలు, కనీస మద్దతు ధర మొదలగు సంక్షేమ పథకాలు అందించడం ద్వారా రైతు అభివృద్ధిని ప్రభుత్వం కోరుకుంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయ డి పి ఎమ్ హుస్సేన్ మాట్లాడుతూ రైతుల నికర ఆదాయం పెంచడానికి ప్రకృతి వ్యవసాయం ఎంతగానో ఉపకరిస్తుందని, పి ఎమ్ డి ఎస్ (నవధాన్యాలను పచ్చిరొట్టగ వేసి కలియదున్నడం) మరియు సేంద్రీయ పద్ధతులను ఆచరించడం ద్వారా సేంద్రీయ కర్బనం పెరిగి భూమి గుల్లబరుతుందని, సూక్ష్మ జీవులతో పాటు సూక్ష్మ పోషకాలు కూడా భూమిలో లభించి భూమి సారవంతమవుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ద్వారా వ్యవసాయ వ్యయం తగ్గడంతో పాటు నాణ్యమైన, పురుగుమందు రహిత పంటను పండించి ఎక్కువ ధరకు అమ్మవచ్చునని, దీని వలన మన ప్రకృతిని, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్ మాట్లాడుతూ రైతులు సాగులో మేలైన అధిక దిగుబడులు ఇచ్చే వంగడాలను ఎంచుకోవాలని, భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించాలని వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా డ్రోన్ ల ద్వారా పురుగుమందుల పిచికారీ యొక్క ఉపయోగాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షాకిర్ పాషా, ఆర్ ఐ మాధవ కిరణ్, ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు గ్లోరి, అభ్యుదయ రైతు మోహిద్దీన్ బేగ్, ఫుడ్ టెక్నాలజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ రాష్ట్ర దాసరి సంక్షేమ అభివృద్ధి బోర్డు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం

**– ముఖ్యఅతిథిగా పాల్గొని డైరెక్టర్లు చేత ప్రమాణ స్వీకారం చేయించిన ఏపీ శాసనసభ బీసీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు**



**నరసరావుపేట డిసెంబర్ 03 (లక్ష్యం న్యూస్)::**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి సంక్షేమ మరియు అభివృద్ధి బోర్డు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం విజయవాడ లోని గొల్లపూడి బీసీ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు, శాసనసభ బీసీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొని కొత్తగా నియమితులైన డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ దాసరి సంక్షేమ మరియు అభివృద్ధి బోర్డుకు డైరెక్టర్లుగా నియమితులైన అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ బోర్డు రాష్ట్రంలోని దాసరి సోదరుల సంక్షేమం, ఆర్థిక – సామాజిక అభివృద్ధికి అంకితమైన సంస్థ. మీరు ప్రమాణం చేసిన ఈ బాధ్యతను నిర్వర్తించడంలో నిజాయితీ, నిబద్ధత, పారదర్శకతతో పనిచేయాలన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు బీసీ సోదరుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. ఈ బోర్డు ద్వారా దాసరి సోదరులకు విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాలు మరింత విస్తృతంగా అందేలా చర్యలు తీసుకోవాలి. మీ అందరి సహకారంతో రాష్ట్రంలో బీసీ సామాజిక న్యాయం మరింత బలోపేతం అవుతుందని నమ్ముతున్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, దాసరి సమాజం గౌరవం – ఆత్మగౌరవం పెంచే మైలురాయి. మీ అందరూ ఈ బాధ్యతను స్ఫూర్తితో నిర్వహించి, సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు డైరెక్టర్లు, బీసీ సంఘాల నాయకులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల కోసం మూడు నెలలకోసారి జాబ్ మేళా




**విశాఖపట్టణం, డిసెంబర్ 03 (లక్ష్యం న్యూస్)**
విభిన్న ప్రతిభావంతుల సౌకర్యార్థం ఇక నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తామని, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు, ఆర్థిక ప్రయోజనాలు తప్పకుండా అందేలా చర్యలు తీసుకుంటాని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. సాధారణ పౌరులకు దీటుగా అన్ని రకాల కార్యకలాపాల్లో ఉత్సాహంగా వ్యవహరిస్తున్న విభిన్న ప్రతిభావంతుల పనితీరు ప్రశంసనీమయని, వారి నడక, నడత అందరిలో స్ఫూర్తి నింపుతుందని ఉద్ఘాటించారు. ఇటీవల అంతర్జాతీయ అంధుల క్రికెట్ మ్యాచ్ లో కీలకంగా వ్యవహరించి విజయం సాధించిన పాంగి కరుణ కుమారి ఆట తీరే దానికి నిదర్శనమన్నారు. అంగవైకల్యం కలిగిన వారు కుంగిపోకుండా ప్రతి ఒక్కరూ ఒక కరుణ కుమారిలా ఎదగాలని ఆకాంక్షించారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో బుధవారం జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.అందరితో సమానంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలు అమలు చేస్తోందని, ఎన్నో రకాలుగా ఊతమిస్తుందని, అధికార యంత్రాంగం కూడా విభిన్న మార్గాల్లో చేయూతనందిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. పింఛను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచిందని, అలాగే మంచానికి పరిమితమైన వారికి రూ.5వేల నుంచి రూ.15వేలకు పెంచిందని గుర్తు చేశారు. సంవత్సరంలో ఏడు రోజుల ప్రత్యేక సెలవులు ఇస్తోందని, ఉద్యోగ నియామకాల్లో అర్హత వయసు 52 సంవత్సరాలకు పెంచిందని, ముఖ ఆధారిత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చిందని వివరించారు. సమానత్వంతోనే సరైన అభివృద్ధి సాధ్యమని, దానికి అనుగుణంగానే అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేకంగా ర్యాంపులు, లిఫ్టులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని పలువురు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు చేసిన విన్నపంపై స్పందిస్తూ కలెక్టర్ హామీ ఇచ్చారు. అన్ని రకాల వినతులకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా అంగవైకల్యం కలిగిన చిన్నారులు వేసిన నృత్యాలు, ఇచ్చిన ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని, వారికి శిక్షణ అందించిన గురువులను, నిర్వాహకులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈగో అనే అంగవైకల్యాన్ని పోగొట్టుకోవాలి : డీఎల్ఎస్ఏ కార్యదర్శిఅంగవైకల్యం కలిగిన చిన్నారులను, వారి ప్రతిభను చూసి చాలా ముచ్చటేసిందని, వారి ప్రతిభ నిజంగా చాలా అబ్బురపరిచిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్. సన్యాసినాయుడు పేర్కొన్నారు. అంగవైకల్యం కలిగినా వీరిలో అద్భుతమైన శక్తి సామర్థ్యాలు దాగి ఉంటాయని, సాధారణ పౌరుల్లో మాత్రం ఈగో అనే అంగవైకల్యం ఉంటుందని అన్నారు. ఇలాంటి చిన్నారుల ప్రతిభను చూశాక వారంతా ఈగో అనే అంగవైకల్యాన్ని తప్పక పోగొట్టుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న వికలాంగుల సంఘాలు చాలా ఐక్యంగా పని చేస్తున్నాయని, ఆ స్ఫూర్తిని అలాగే కొనసాగించాలని సూచించారు. సైన్ లాంగ్వేజ్ గురించి సాధారణ పౌరులు కూడా అవగాహన ఏర్పరచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని, కనీసం తల్లిదండ్రులైనా కచ్చితంగా తెలుసుకోవాలని, అప్పుడే విభిన్న ప్రతిభావంతులకు తగిన విధంగా సహాయపడగలమని అన్నారు. అంగవైకల్యం కలిగిన వారిని గౌరవిస్తూ.. తమతో సత్సమానంగా చూసుకోవాలని హితవు పలికారు. అధికార యంత్రాంగానికి, విభిన్న ప్రతిభావంతులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుంచి ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తామని, నిత్యం అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.521 మంది ప్రశంసా పత్రాల అందజేత.. అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలుఈ క్రమంలో యూసీడీలో రెండు ప్రత్యేక బృందాలకు రూ.13 లక్షల విలువగల చెక్కును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శితో కలిసి లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన 521 మందికి ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో భాగంగా అంగవైకల్యం కలిగిన చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. దేశభక్తి గీతాలకు, భక్తి గీతాలకు వారి చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులను అభినందిస్తూ జిల్లా కలెక్టర్, డీఎల్ఎస్ఏ సెక్రటరీ వారందరితో బృంద చిత్రాలు దిగారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె. కవిత, యూసీడీ పీడీ సత్యవేణి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కె. రామారావు, సీపీవో శ్రీనివాసరావు, ఏపీసీ చంద్రశేఖర్ ఇతర అధికారులు, వికలాంగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ప్రతిభావంతుల దినోత్సవం.




విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న ఎమ్ ఈ ఓ విజయశ్రీ,ఉపాధ్యాయులు.

**కర్లపాలెం డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్.**
కర్లపాలెం మండలం లోని ఎంపీపీ స్కూల్ ఇందిరానగర్ భవిత సెంటర్ లో ప్రపంచ ప్రతిభావంతుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులు గా ఎం ఈ ఓ లు మనోరంజని, విజయశ్రీ లు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను ఉపయోగించుకొని లబ్ది పొందాలని వివరించారు. పిల్లలందరికీ బహుమతుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.శైలజ,ఎం.లక్ష్మీ భవాని,చందన,జాన్ ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

# విద్యా రంగ సమస్యలు పరిష్కారమే ఎస్.ఎఫ్.ఐ లక్ష్యం

- నరసరావుపేట పట్టణ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక
- ఎస్.ఎఫ్.ఐ జిల్లా కన్వీనర్ కె.సాయి కుమార్




**నరసరావుపేట డిసెంబర్ 03 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లాలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఎస్.ఎఫ్.ఐ మరింత బలోపేతం చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కన్వీనర్ కె.సాయి కుమార్ అన్నారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డు లోని ఎస్.ఎఫ్.ఐ కార్యాలయంలో బుధవారం ఎస్.ఎఫ్.ఐ నరసరావుపేట పట్టణ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఏ ఆనంద్, శ్రావణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పేద బడుగు, బలహీన వర్గాలు విద్యార్థులకు అండగా ఉంటూ ప్రభుత్వ విద్యను అందించేందుకు ఎదురయ్యే ఆటంకాలు అధిగమించేందుకు కలిసిగట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అక్షరాస్యత పరంగా వెనుబడిన పల్నాడు జిల్లాలో విద్యాభివృద్ధి కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావొస్తున్నా విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. పెండింగ్ ఉన్న బకాయిలు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేసి సంక్షేమ హాస్టల్స్ లో సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ జిల్లా కన్వీనర్ కె. నవిత, నూతన కమిటీ ఉపాధ్యక్షులు మస్తాన్, సహాయ కార్యదర్శి పి శ్రావణ్ కుమార్, కమిటీ సభ్యులు అఖిల్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# బాలికను దత్తత తీసుకున్న అమెరికన్ దంపతులు

## - ధ్రువపత్రం అందజేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా





**నరసరావు పేట డిసెంబరు 03 (లక్ష్యం న్యూస్)::**

జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సంరక్షణలో ఉన్న బాలికను అమెరికన్ దంపతులు దత్తత స్వీకరించారు. తల్లిదండ్రులు వదిలివేసిన అమర ప్రగతి(2) అను బాలికను అమెరికన్ దంపతులకు దత్తత ఇస్తూ జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ధ్రువపత్రం అందజేశారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో అమెరికన్ దంపతులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. దత్తత తీసుకునేందుకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. దంపతుల ఆర్థిక పరిస్థితి, పిల్లల అవసరం తదితర అంశాలను పరిశీలించి దత్తత ధ్రువపత్రం జారీ చేశారు. బాలికకు 21 ఏళ్ల వయసు వచ్చే వరకూ తన సంరక్షణను పర్యవేక్షిస్తామన్నారు. మొదటి సంవత్సరం ప్రతి వారం బాలిక పెంపకంపై సమీక్ష ఉంటుందన్నారు. అనంతరం మూడేళ్ల పాటూ నెలకోసారి, ఆ తర్వాత ఏడాదికోసారి సమీక్ష చేస్తామన్నారు. సురక్షితమైన దత్తత కోసం ఐసీడీఎస్ ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారి ఎం. ఉమాదేవి, దత్తత మేనేజర్ ఎం.కుమారి, డి.సి.పి.ఓ శౌరిరాజు, మిషన్ వాత్సల్య కోఆర్డినేటర్ సంతోష్ కుమారి,ఈవో ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆర్యవైశ్య బిటెక్ విద్యార్థినికి చదువు నిమిత్తం 66,987-00 అందజేత



**నందిగామ డిసెంబర్ 3 లక్ష్యం న్యూస్**

ఆర్యవైశ్య సంఘం - నందిగామ వారిచే "వాసవి మాత విద్యాసేవ" లో భాగంగా సంఘం నాయకులు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో.... ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం బొబ్బెళ్ళపాడు గ్రామానికి చెందిన కటకం హారిక (19) కు బీటెక్ చదువు నిమిత్తం 66,987-00 ఈరోజు బొబ్బెళ్ళపాడు గ్రామం లో గల వారి ఇంటికి వెళ్ళి అందచేసారుఈమె తల్లితండ్రులు ఆ గ్రామంలో చిన్న కొద్దిపాటి ఇడ్లీ హెూటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు చదువు లో ప్రతిభ కనబరుస్తూ మంచి మార్కులు సాధిస్తున్న హారిక బిటెక్ చదువు కొనసాగించాలని పట్టుదలతో ఉన్నప్పటికీ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేక సతమతమవుతుందకుటుంబ పరిస్థితులు అనుకూలించక ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమవుతున్న విద్యార్థులకు కొండంత అండగా నందిగామ ఆర్య వైశ్య సంఘం నిలుస్తోంది ప్రతిభ ఉండి పై చదువులు చదువుకునేందుకు అవస్థలు పడుతున్న యువతికి ఆపన్నహస్తం అందించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పెద్దలు బొబ్బెళ్ళపాటి సాయి, నందిగామ ఆర్య వైశ్య సంఘం నాయకులు పారేపల్లి సాయిబాబు,ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు రాజారావు, ప్రధాన కార్యదర్శి నాళ్ల చిన సత్యంబాబు,ఆర్యవైశ్య ప్రముఖులు మారం అమరయ్య,పులిపాటి శ్రీనివాస్,పబ్బతి జనార్ధనరావు ,చవట సుధాకర్,మొరిశెట్టి చైతన్య, చక్కా రాధాకృష్ణ, బిట్టు రమేష్, తిప్పారెడ్డి వేణు మాధవ్ రెడ్డి, కటకం నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రి

## వై.యస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన - కె.కె రాజు .



విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి నవంబర్ 3 ::

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజధానిలో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలి



**గుంటూరు, డిసెంబరు 3( లక్ష్యం న్యూస్)**

రాజధాని ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలని నిర్ణయించడం జరిగిందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. ఈ మేరకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. బుధవారం బుధవారం గుంటూరు విచ్చేసిన మంత్రి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పలనాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, శాసనసభ్యులు శ్రావణ్ కుమార్, భాష్యం ప్రవీణ్ తో గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ అంశాలను చర్చించిన అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో అనేక సంస్థలకు స్థలాలను కేటాయించడం జరిగిందని చెప్పారు. రైతుల భూమికి విలువ పెరగాలని, అందుకు ఆర్దిక కార్యకలాపాలు పెరగాలని అన్నారు. రాజధాని ప్రాంతంలో 2500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ రావాలని, అదేవిధంగా అంతర్జాతీయ స్థాయి క్రీడానగరం అభివృద్ధి కావాలని అన్నారు తద్వారా ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని చెప్పారు. ఈ విషయాలు పట్ల సి.ఆర్.డి.ఏ కమిషనర్, అదనపు కమిషనర్, కలెక్టర్లు, శాసనసభ్యులతో చర్చించామన్నారు. భూ సేకరణలో సమస్యలను ప్రభుత్వం దృష్టికీ తీసుకురావాలని సూచించినట్లు తెలిపారు. త్రీ మెన్ కమిటీ సూచనల మేరకు చర్యలు చేపట్టాలని తెలియజేయడం జరిగిందన్నారు. తాడికొండ శాసనసభ్యులు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రెండో విడత ల్యాండ్ పూలింగ్ కు సంబంధిత అధికారుల నియామకం జరగాలని కోరినట్లు చెప్పారు. మొదటి విడత ల్యాండ్ పూలింగ్ లో గరీబ్ భూములు గ్రామ కంఠాలు, వాస్తు మేరకు ప్లాట్ లు లేకపోవడం వంటి సమస్యలు తలెత్తాయని వాటిని అధిగమించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించినట్లు తెలిపారు. పొరపాట్లు గతంలో జరిగి ఉంటే వాటిని సరి చేయుటకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ నవంబర్ 28న రెండవ దశ ల్యాండ్ పూలింగ్ కు క్యాబినెట్ ఆమోదం లభించిందన్నారు. ఏడు గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ చేయుటకు అవసరమగు అన్ని ఏర్పాట్లను కోసం చర్చించడం జరిగిందన్నారు. డిసెంబర్ ఐదో తేదీ నుండి గ్రామస్థాయిలో కార్యాలయాలు పనిచేయడం జరుగుతాయన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు





- కలెక్టర్ విజయ్ కృష్ణన్
- డ్రిప్ ఇరిగేషన్, షేడ్ నెట్ సాగు రైతులకు ఆదర్శం

**అనకాపల్లి (బుచ్చయ్యపేట), లక్ష్యం ప్రతినిధి డిసెంబర్ 03:**

బుచ్చయ్యపేట మండలం కొండెంపూడి గ్రామంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ బుధవారం సందర్శించి ఆధునిక వ్యవసాయం అమలవుతున్న విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతుల ఆదాయాన్ని పెంచడం కోసం కొత్త సాంకేతిక పద్ధతుల వినియోగం అత్యవసరమని, శాస్త్రీయ విధానాలు అనుసరిస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు సాధించవచ్చని కలెక్టర్ సూచించారు.స్థానిక రైతు వియ్యపు నాగరాజు తన 6 ఎకరాల భూమిలో డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని అమలు చేస్తూ సీజన్‌లకు సంబంధం లేకుండా అన్ని రకాల కూరగాయలను సాగు చేస్తున్నారు. నీటి పొదుపుతోపాటు సమయానుకూలంగా తేమ అందుతుండడంతో పంటల ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు. దీంతో సంవత్సరం పొడుగునా మంచి దిగుబడులు సాధించి లాభాలను పెంచుకుంటున్నారని అన్నారు.అదేవిధంగా ఆయన ఏర్పాటు చేసిన షేడ్ నెట్‌లో కూరగాయల నారులను ప్రోట్రే (%ూతీశ్‌-ీఝుం%) పద్ధతిలో అభివృద్ధి చేయడం ద్వారా అధిక నాణ్యత కలిగిన నారులు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ నారులను సమీప గ్రామాల రైతులకు సరఫరా చేసి అదనపు ఆదాయాన్ని పొందుతున్నారు. నాణ్యమైన నారు వాడడం వల్ల పంటలు ఆరోగ్యంగా పెరుగుతున్నాయని, ఈ విధానం మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారు. కలెక్టర్ విజయ్ కృష్ణన్ రైతు నాగరాజు తీసుకున్న ఈ ఆధునిక చర్యలను ప్రశంసిస్తూ, జిల్లాలో మరింతమందిని ఈ విధానాలను అనుసరించేందుకు ప్రోత్సహిస్తామని తెలిపారు. నీటి వినియోగాన్ని తగ్గించే డ్రిప్ సాగు, షేడ్ నెట్ పద్ధతులు ప్రస్తుత పరిస్థితుల్లో అత్యంత అవసరమైనవని అన్నారు.ఈ సందర్భన కార్యక్రమంలో జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి జి.వి. లక్ష్మి, జిల్లా ఉద్యానాధికారి ఎం.ఏ. రహీం, జిల్లా పశుసంవర్ధక అధికారి రామ్ మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ నూతన జోనల్ కార్యాలయాలను పరిశీలించిన కమిషనర్



విశాఖపట్నం, డిసెంబర్ 03(లక్ష్యం న్యూస్) మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రెండు జోనల్ కార్యాలయాలను మంజూరు చేసిన నేపథ్యంలో 51 వ వార్డు మాధవధార వుడా లేఔట్ లో నిర్మాణ దశలో ఉన్న జీవీఎంసీ నార్త్ జోన్ కార్యాలయాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ఆ సమీపంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నార్త్ జోన్ కార్యాలయంలో అన్ని సదుపాయాలతో విధులు కార్యాచరణకు సిద్ధం చేయాలని , వార్డు నెంబర్ 85 లో రాజీవ్ గాంధీ కల్యాణ మండపం లో తాత్కాలికంగా అగనంపూడి జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటుకు డిసెంబర్ 15 తేదీ నాటికి పూర్తి చేసి సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణరాజును ఆదేశించారు. బుధవారం ఆయన మాధవధార వుడా లేఅవుట్ లో తాత్కాలికంగా సిద్ధం చేసిన నార్త్ జోన్ కార్యాలయాన్ని, అగనంపూడి లో తాత్కాలికంగా అగనంపూడి జోనల్ కార్యాలయం ఏర్పాటుకు సూచించిన రాజీవ్ గాంధీ కళ్యాణమండపాన్ని అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉత్తర్వుల మేరకు ప్రస్తుతమున్న మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ 8 జోన్లకు బదులుగా 10 జోనల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అందులో నార్త్ జోన్ ఏర్పాటు చేయుటకు వార్డ్ 51 నందు మాధవధార వుడా లేఔట్ లో నిర్మాణ దశలో ఉన్న మూడంతస్తుల భవనాన్ని పరిశీలించి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధాన ఇంజనీర్ కు ఆదేశించారు. ఆ సమీపంలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన నార్త్ జోన్ కార్యాలయంలో అన్ని విభాగాలను , నియమించిన అధికారులు, ఉద్యోగుల కేటాయింపును పరిశీలించి , విధులకు కావలసిన ఫర్నిచర్, స్టేషనరీ, లైటింగ్ ,ఫ్యాన్స్ ,నేమ్ బోర్డ్స్, ఎంట్రెన్స్ గ్లో సైన్ బోర్డ్ ,కంప్యూటర్ సిస్టమ్స్, టేబుల్స్, చైర్స్ ,వీడియో కాన్ఫరెన్స్ సిస్టం, పార్కింగ్ స్పేస్ ,ల్యాండ్ స్కేప్ తదితర అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి కార్యాచరణకు సిద్ధం చేయాలని ప్రధాన ఇంజనీర్ కు, జోనల్ కమిషనర్ బి.రాము కు ఆదేశించారు.అనంతరం ఎన్.ఎ.డి. కొత్త రోడ్డు సమీపంలో వెస్ట్ జోన్ కార్యాలయం ( ప్రస్తుతం జోన్ 5 జ్ఞానాపురం కార్యాలయం) శాశ్వతంగా ఏర్పాటు చేసుకునేందుకు అనువైన స్థల పరిశీలన చేయాలని జోనల్ కమిషనర్ బి. రాముకు ఆదేశించారు. అనంతరం 85వ వార్డులో రాజీవ్ గాంధీ కళ్యాణ మండపాన్ని పరిశీలించి నూతనంగా ఏర్పాటు చేసిన అగనంపూడి జోన్ కార్యాలయాన్ని తాత్కాలికంగా స్టేడియంలో ఏర్పాటు చేసేందుకు పెయింటింగ్ వేసి,అన్ని మౌలిక సదుపాయాలతో డిసెంబర్ 15 నాటికి జోనల్ కార్యాలయం కార్యాచరణకు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావుకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్ శేషాద్రి, పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు పద్మావతి, తారా ప్రసన్న ,దిలీప్ , ఎం.ఆర్.ఎస్. అప్పారావు, ఉపకార్య నిర్వహక ఇంజనీరు భరణి కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట్రావు, సహాయక వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఏపీడి పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కుర్రు గ్రామంలో భారీ ఉచిత వైద్య శిబిరం



- ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన డాక్టర్ చదలవాడ ఆదిత్య
- సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు
- 400 మందికిపైగా వైద్య సేవలు

నరసరావుపేట డిసెంబర్ 03 (లక్ష్యం న్యూస్)::

నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో, కాటూరి మెడికల్ కాలేజీ %ు% హాస్పిటల్ సహకారంతో భారీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు తనయుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్వయంగా శిబిరాన్ని సందర్శించి పర్యవేక్షించారు. ఇక్కుర్తి టీడీపీ నాయకులు కూరపాటి శ్రీనివాసరావు, కొల్లి వెంకటేశ్వర్లు, బోడపాటి పేరయ్య, కనుమూరి రమేష్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. శిబిరంలో దాదాపు 400 మంది గ్రామస్తులు వైద్య సేవలు పొందారు.. అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయడమే కాకుండా, సూచించిన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్, నాయకులు కడియాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని టీడీపీ నాయకులు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ వైద్య విద్యకు కూటమి తూట్లు

**- 33వార్డులో కోటి సంతకాలు సేకరణలో మాజీ ఎమ్మెల్యేగణేష్:: కుమార్ వాసుపల్లి గణేష్ కుమార్**



**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 3 ::**

విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం లో జీవీఎంసీ 33 వ వార్డు లొ పేదల ఎదుగుదలంటే ముందు నుండే చంద్రబాబుకు ఒక రకమైన ఈర్ష ఉంటుందనీ మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. పేదల వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయొద్దంటూ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు 33వ వార్డు అధ్యక్షుడు ముత్తా బత్తుల రమేష్ ఆధ్వర్యంలో నీలమ్మ వేపచెట్టు జంక్షన్లో కోటి సంతకాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై యువత విద్యార్థులు, మేధావులు ప్రజల నుండి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో సచిన్దంగా ప్రజలు ముందుకు వచ్చి సంతకాలు చేయడం కూటమి వ్యతిరేక విధానాలు తేటతెల్లమవుతున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమ పాలనకు, చంద్రబాబు దుర్మార్గపు పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గ్రహించారన్నారు. 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చెయ్యడం పేదలకు అన్యాయం జరుగుతుందని తెలిసి కూడా వైద్య విద్యను దూరం చేయడం దుర్మార్గమన్నారు. ఆరోగ్యశ్రీని కూడా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ జాన్ వెస్లీ, జిల్లా బి సి సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భరత్, స్టేట్ మహిళా సెక్రెటరీ బోరా విజయలక్ష్మి, స్టేట్ అంగనవాడి జనరల్ సెక్రెటరీ సలాడి భాను, మాజీ కార్పొరేటర్ పచేపల్లి రాము, 37 వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, జిల్లా మెంబర్ బుడుగు శ్రీనివాసరావు, సౌత్ అనుబంధ సంఘం అధ్యక్షులు సూర్య,బురల చిన్న,బేవార మహేష్,వాసుపల్లి బంగారమ్మ, ఆకుల శ్యామ్, కొణతాల కృష్ణవేణి,లక్ష్మి కాంతం,సాగర్, చోడిపిల్లి శివ,పులి,చంద్రకళ పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలి



సఫాయి కర్మచారీలకు ఉపాధి శిక్షణ ఇవ్వాలి, పారిశుద్ధ్య కార్మికులకు తోడ్పాటు అందించాలి

జిల్లా విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, విశాఖ జిల్లా సిపి

విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి డిసెంబర్ 03 :

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో అధికారులు, పోలీసులు ప్రత్యేక చొరవ చూపాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సాయం తీసుకొని త్వరగా ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం సాయంత్రం జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు, సీపీ శంఖబ్రత బాగ్చీలతో కలిసి ఆయన పాల్గొన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై అధికారులను ఆరా తీశారు. విచారణ పూర్తయిన కేసుల్లో పీపీల సాయం తీసుకొని ముందుకు సాగాలని, విచారణ దశలో ఉన్నవాటిలో వేగం పెంచాలని సూచించారు. విచారణ దశలో 113, పెండింగ్ ట్రయిల్ లో 689 కేసుల విషయంలో అధికారులు, పీపీలు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. బాధితులకు నిర్ణీత కాలంలో నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ, దర్యాప్తు విషయంలో జాగ్రత్త వహించాలని, బాధితులకు అండగా నిలవాలని పేర్కొన్నారు.

**సఫాయి కర్మచారీలకు, వారి కుటుంబ సభ్యులకు ఉపాధి శిక్షణ**

సఫాయి కర్మచారీలుగా పని చేసిన వారికి, వారి కుటుంబ సభ్యులకు ఉపాధి శిక్షణ అందించాలని, తద్వారా స్వయం ఉపాధి లేదా కంపెనీల్లో ఉద్యోగావకాలు కల్పించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. వీరిని గుర్తించేందుకు ఇప్పటికే నిర్వహించిన సర్వే వివరాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరితగతిన వీరందరికీ సెమ్స్, జిల్లా నైపుణ్య సంస్థల ద్వారా శిక్షణ ఇప్పించాలని సూచించారు. రైల్వే సంస్థలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల స్థితిగతులపై ప్రత్యేక పరిశీలన చేయాలని చెప్పారు. రుణ సదుపాయం కల్పనలో, గృహ నిర్మాణ పథకాల్లో ప్రాధాన్యత ఇచ్చి సహకరించాలన్నారు. పని ప్రాంతాల్లో వారికి ప్రత్యేక వసతులు కల్పించాలని చెప్పారు. రైల్వే పరిధిలో సఫాయి కర్మచారీల సమస్యలపై సభ్యులు కొన్ని సమస్యలను ప్రస్తావించగా సానుకూలంగా స్పందించి చర్యలకు ఉప క్రమించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 37వ వార్డులో సులభ్ కాంప్లెక్స్ నిర్వహణ అధ్వానంగా ఉందని, నీరు లేదని కమిటీ సభ్యుడు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన నగర పరిధిలోని అన్ని సులభ్ కాంప్లెక్సులను పరిశీలించాలని, రన్నింగ్ వాటర్ ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల్లో మరుగుదొడ్ల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.సమావేశాల్లో పండుల రవీంద్రబాబు, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డీసీపీలు మణికంఠ, మేరీ ప్రశాంతి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కె. రామారావు, ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, విశాఖ ఆర్డీవో సుధాసాగర్, పలువురు ఏసీపీలు, వివిధ విభాగాల అధికారులు, కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, రాంబాబు, ఆంజనేయ, మాలతి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నులను పంపిణీ

## - నారా లోకేష్ స్ఫూర్తితో భవిత స్కూల్‌లో సేవా కార్యక్రమం



**మంగళగిరి డిసెంబర్ 03 ( లక్ష్యం న్యూస్)**

మంగళగిరి మండలంలోని ఎంటిఎంసి పరిధి లోని కాజా వెంకటరెడ్డి పాలెం భవిత దివ్యాంగుల పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని. ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. నారా లోకేష్ స్ఫూర్తితో నవులూరుకు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకుడు మర్రి ఏసుబాబు దివ్యాంగ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంగళగిరి ఎంఈఓ బాబు హాజరైన బాబు మాట్లాడుతూ దివ్యాంగుల విద్య, వారి స్వాభిమాన అభివృద్ధికి సమాజం ప్రతి వ్యక్తి తోడ్పాటు అందించాలని అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పల్లపోతుల శ్రీనివాసరావు దివ్యాంగ విద్యార్థుల కోసం చేపట్టిన సేవా కార్యక్రమాన్ని అభినందించారు. టిడిపి నాయకులు మర్రి ఏసుబాబు మాట్లాడుతూ తదుపరి రోజుల్లో కూడా దివ్యాంగుల సంక్షేమానికి సహాయం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దానబోయిన రామరాజు, కుక్కమల్ల విక్రమ్, భాస్కర్ రెడ్డి, స్కూల్ హెచ్‌ఎం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధన పై అవగాహన సదస్సు

## నరసరావుపేట ట్రాఫిక్ సిఐ లోకనాథం



నరసరావుపేట డిసెంబర్ 03 (లక్ష్యం న్యూస్)::

నరసరావుపేట పట్టణంలోని ఎస్ ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల నందు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిఐ లోకనాథం మాట్లాడుతూ వాహనం నడుపుతున్నప్పుడు మీ వద్ద తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ (%ఙా%) మరియు వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (%=జ%) తప్పనిసరిగా ఉండాలి. కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలి.ద్విచక్ర వాహనం నడిపేవారు మరియు వెనుక కూర్చున్నవారు కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి విద్యార్థులు బైకు నడిపే సమయంలో రోడ్డుపై నిర్ణయించిన వేగ పరిమితిని మించకూడదు తప్పనిసరిగా వేగపరమేతిని అందరూ పాటించాలి బైకు నడిపే సమయంలో సిగ్నల్స్ ని ఈ విధంగా పాటించండి రెడ్ సిగ్నల్ పడితే ఆపండి, ఎల్లో పడితే సిద్ధంగా ఉండండి, గ్రీన్ సిగ్నల్ పడితే మీ ప్రయాణాన్ని కొనసాగించాలి, మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరం అని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ విధంగా ప్రతి ఒక్కరు క్రమశిక్షణ తోటి వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలని అరికట్టవచ్చు అని సూచించారు మరియు హెల్మెట్ లేని ప్రయాణం స్వీటీ బెల్టులేని ప్రయాణాలకి లైసెన్స్ ఆర్ సి బుక్ లేని వాహనాలకి ఫైన్ ల గురించి వివరించారు.

# ఘనంగా వైసీపీ నేతధూపాటి అనిల్ జన్మదిన వేడుకలు



**గుంటూరు డిసెంబర్ 3 (లక్ష్యం న్యూస్)**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పురోభివృద్ధికి ధూపాటి వంశీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని నగర వైసిపి ఇన్చార్జ్ నూర్ ఫాతిమా అన్నారు. బస్టాండ్ కుడల్లోని తూర్పు వైసీపీ కార్యాలయంలో వైసీపీ నగర యువజన ప్రధాన కార్యదర్శి ధూపాటి అనిల్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనిల్ కు ఫాతిమా తినిపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు అనిల్ వర్ధిల్లాలని నూరు ఫాతిమా ఆకాంక్షించారు. యువజన విభాగం పటిష్టతకు పాల్పడాలని అనిల్ను కోరారు.

# విజయోత్సవ సభ, ర్యాలీని జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న పోలు సుబ్బారెడ్డి

**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా ప్రతినిధి**

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కొనసాగింపు విజయోత్సవ ర్యాలీ సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రగొల రెడ్డయ్య మరియు మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలి సుబ్బారెడ్డి పేర్కొన్నారు గురువారం రాయచోటి చెక్ పోస్ట్ శివాలయం నుండి బంగ్లా సర్కిల్ వర్క్ ర్యాలీ అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించు కృతజ్ఞతాభినంద సభను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రగొల్ల రెడ్డయ్య డి సి సి బ మాజీ డైరెక్టర్ హెూలీ సుబ్బారెడ్డి కోరారు ఈ కార్యక్రమంలోమండిపల్లి అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఉమాపతి రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజేందరెడ్డి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి బీసీ సంఘం నాయకులు భాస్కర్ ముక్తారహ్మద్ మండల మైనార్టీ నాయకులు

ఆరిపుల్లా చీరల సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు ౦

# సకలాంగుల కన్నా దివ్యాంగులు మిన్న



**గుంటూరు డిసెంబర్ 3 (లక్ష్యం న్యూస్)** అన్ని రంగాల్లో సకలాంగుల కన్నా దివ్యాంగులు మిన్నగా పయనిస్తున్నారని తూర్పు వైసీపీ ఇన్చార్జ్ నూర్ ఫాతిమా అన్నారు. బుధవారం బస్టాండ్ వైసీపీ కార్యాలయంలో తూర్పు వైసీపీ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు దాసరి గణేష్ బాబు అధ్యక్షతన దివ్యాంగుల దినోత్సవ వేడుకలు జరిగాయి .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి దివ్యాంగులతో పంచుకున్నారు .అనంతరం నూర్ ఫాతిమా మాట్లాడారు. దివ్యాంగుల ఉన్నతికి అభివృద్ధికి వైసిపి పాటుపడుతుందన్నారు. అలాగే సీఎం జగన్ ,పార్టీలో దివ్యాంగులకు ఇతోదిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో దివ్యాంగులకు వైసీపీ అండగా ఉంటుందని ఫాతిమా చెప్పారు .తూర్పు వైసీపీ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు గణేష్ బాబు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవానికి సమంతా రాజిలేని ప్రచార పోరాట కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నూరు ఫాతిమాను ఎమ్మెల్యేగా చూడడమే తమ లక్ష్యమని ఆ దిశగా పార్టీ పట్టిష్టతకు పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక కల్చర్ కనిపించేలా రైల్వే స్టేషన్ నిర్మాణాలు

ఏలూరు, డిసెంబర్ 3, (లక్ష్యం న్యూస్)

ఏలూరు రైల్వే స్టేషన్. పూర్తిగా ట్రెడిషనల్ లుక్ లో ఏలూరు కి దగ్గర్లోని ద్వారకా తిరుమల ఆలయ గోపురాన్ని తలపించేలా రైల్వే స్టేషన్ ను నిర్మిస్తున్నారు. "అమృత్ భారత్ స్టేషన్ " స్కీమ్ క్రింద దేశం లోని చాలా రైల్వే స్టేషన్ లను డెవలప్ చేస్తోంది కేంద్రం. ఒకప్పుడు రైల్వే స్టేషన్ అంటే గుర్తు వచ్చే పాడుబడిన భవనాలు, అపరిశుభ్రం గా ఉండే పరిసరాల స్థానం లో కోట్లు ఖర్చు పెట్టి పూర్తిగా న్యూ లుక్ ఇస్తుంది రైల్వే శాఖ. ఇప్పటికే కొన్ని స్టేషన్ లు రెడీ అయ్యాయి. మరికొన్ని స్టేషన్ ల ఆధునీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి.అయితే ఈ నిర్మాణాల సమయం లో లోకల్ కల్చర్ కు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆమధ్య పూర్తిగా డెవలప్ చేసిన సూళ్లూరు పేట రైల్వే స్టేషన్ కు దగ్గర్లోని చెంగాలమ్మ గుడి ని తలపించే ఎలివేషన్ ఇచ్చారు. ఇప్పుడు ఏలూరు స్టేషన్ కు ద్వారకా తిరుమల టెంపుల్ లుక్ ఇస్తున్నారు.ద్వారకా తిరుమల (చిన తిరుపతి ) కి వెళ్లాలంటే ఏలూరు స్టేషన్ లోనే దిగాలిఏలూరు కి దగ్గర్లోనే ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న తిరుపతి (ద్వారకా తిరుమల ) కి వెళ్లాలంటే ఎక్స్ ప్రెస్ ట్రైన్స్ ఆగేది ఏలూరు స్టేషన్ లోనే. 20 కిమీ దూరం లో ఉన్న భీమడోలు స్టేషన్ లో అన్ని రైళ్ళు ఆగవు. అందుకే ద్వారకా తిరుమల వెళ్లే భక్తులకు ఏలూరు స్టేషన్ లో దిగడమే బెస్ట్ అప్షన్ గా ఉంది. దాన్ని దృష్టిలో పెట్టుకునే ఏలూరు రైల్వే స్టేషన్ కు ఆ డివోషనల్ టచ్ ఇస్తున్నారు. ఇది పూర్తి అయితే ఏలూరుకు ఒక ఐకానిక్ బిల్డింగ్ గా మారుతుంది అంటున్నారు అక్కడి ప్రజలు.ఈ మధ్యనే ఏలూరు స్టేషన్ లో అమృత్ సంవాద్ పేరిట స్థానికుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంది సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ అధికారుల బృందం. ఆ సందర్భంగా రైళ్లకి కొన్ని అదనపు కోచ్ లను ఏర్పాటు చెయ్యాలని.. స్టేషన్ లో కొన్ని అదనపు సౌకర్యాలు పెంచాలని ప్రయాణికులు కోరారు.

# క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు

అమరావతి, డిసెంబర్ 3, (లక్ష్యం న్యూస్)

రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలను కేటాయించారు. అందులో రెండు ఎకరాల్లో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్(ఎక్యూసిసి) ఏర్పాటు చేయనున్నారు. ఇది జాతీయ సాంకేతిక భవిష్యత్ కేంద్రంగా మారనుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాయపూడి పరిధిలోని సీఆర్‌ఏ ప్రధాన కార్యాలయానికి ఉత్తరభాగంలో సీడ్ యాక్సెస్రోడ్డు అవతల దీనిని నిర్మించనున్నారు. క్వాంటం బిల్డింగ్ నిర్మాణం కోసం ఆసక్తి ఉన్న వారిని టెండర్ల కోసం పిలిచారు. ఈ నెల ఆరోతేదీతో టెండర్ల గడువు ముగియనుంది. ప్రాజెక్టు వ్యాల్యూను స్పష్టంగా పేర్కొనకపోయినా నిర్దేశిత ధరకంటే ఎవరు తక్కువకు టెండర్ వేస్తే వారికి కేటాయించేలా ప్రతిపాదనలు రూపొందించారు.ప్రస్తుతం విట్ యూనివర్శిటీలో క్వాంటం కంప్యూటర్ సెంటర్ తాత్కాలిక భవనాన్ని ఏర్పాటు చేశారు. భవిష్యత్ లో రాయపూడి వద్ద నిర్మించే శాశ్వత భవనంలోకి దీన్ని మార్చనున్నారు. అనంతరం అమరావతిని పూర్తిస్థాయి క్వాంటం సిటీగా మార్చాలనేది ప్రభుత్వ ఆలోచన. భవన నిర్మాణానికి అయ్యే ఖర్చును సీఆర్ డిఏ ఐటీ అండ్ ఈ శాఖ సంయుక్తంగా ఖర్చు చేయనున్నట్లు టెండర్లలో పేర్కొన్నారు. ప్రస్తుత భవనాన్ని ఉ ప్లస్1 అంతస్తుగా 4,201 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మెకానికల్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్, ఫైర్(ఎంఈపిఎఫ్)తో గ్రీన్ బిల్డింగ్ నిబంధనల ప్రకారం నిర్మించనున్నారు. దీనిలో గ్రౌండ్ ఫ్లోర్ 1,990 చదరపు మీటర్లు, మొదటి ఫ్లోర్ 1,996 చదరపు మీటర్లు, బేస్ మెంట్ 210 చదరపు మీటర్లతో నిర్మించున్నారు. ఇవి కాకుండా హెడ్ రూము 109, డెక్ ఏరియా 130 చదరపు మీటర్ల విస్తీర్ణంతో ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు.భవిష్యత్తులో జాతీయస్థాయి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్గా మార్చాలనేనది ప్రతిపాదనగా ఉంది. దీనికోసం ఇటీవల క్వాంటం వర్కుషాపు కూడా నిర్వహించారు. టిసిఎస్, ఐబిఎంతోపాటు దేశంలో పలు ఐటి కంపెనీల ప్రతినిధులనూ దీనికి ఆహ్వానించారు. ఇందులో భాగంగా ఐబిఎం 150 క్యూబిట్ కెపాసిటీతో కంప్యూటర్ ఏర్పాటు వేసేందుకు ముందుకు వచ్చింది. టిసీఎస్ అవసరమైన సాంకేతిక నైపుణాన్ని ఇవ్వనుంది. ఎల్ అండ్ టీ నిర్మాణపరమైన అంశాల్లో భాగస్వామ్యం కానుంది. ఇలా మూడు కంపెనీలతో ఇటీవల ప్రభుత్వం ఒప్పందం. చేసుకోవడంతోపాటు క్వాంటం పాలసీని విడుదల చేసింది. వీటిలో భాగంగా క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచింది కూటమి ప్రభుత్వం.ఏపీలో క్వాంటం కంప్యూటింగ్ పై అవగాహన పెంచేందుకు 50,000 మందికి శిక్షణ ఇవ్వబోతోంది ప్రభుత్వం. అమెరికా లోని వైజర్, హైదరాబాద్ లోని క్యూబైటెక్ స్మార్ట్ సొల్యూషన్స్ కలిసి ఈ శిక్షణ ఇవ్వబోతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. డిసెంబర్ 8 నుండి ఈ ట్రైనింగ్ ప్రారంభం కానుంది.ఈ ట్రైనింగ్ మూడు పార్ట్ లుగా ఉంటుంది. ఫేజ్ 1 ట్రైనింగ్ 4 వారాలు ఉంటుంది. ఏపీ విద్యార్థులకు ఫీజ్ 500. మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంజనీరింగ్, కంప్యూటర్ కోర్సులు చదువుతున్న వారు, ఆల్రెడీ చదువు పూర్తి చేసుకున్న వారు, ఆయా సబ్జెక్టు ల్లో ప్రొఫెసర్ లుగా పనిచేస్తున్న వారు ఈ కోర్స్ కోసం అప్లై చేసుకోవచ్చు. వేరే రాస్ట్రాలకు చెందిన విద్యార్థులయితే 1000 రూపాయలు, ఆల్రెడీ టీచర్స్ గా జాబ్ చేస్తున్న వారు 2000 రూపాయలు ఫీజ్ చెల్లించాల్సి ఉంటుంది. ఫేజ్ 1 లో మంచి మార్కులు తెచ్చుకున్న 3000 మందిని ఎంపిక చేసి వారికి రెండో ఫేజ్ లో శిక్షణ ఇస్తారు. ఈ ట్రైనింగ్ మొత్తం ఆన్ లైన్ లోనే ఉంటుంది.

# మామిడికాయ స్థానంలో అరటిపండు...

అనంతపురం, డిసెంబర్ 3, (లక్ష్యం న్యూస్)

ఏపీలో అరటి రైతుల సమస్యలపై అధికార, విపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు కొనసాగుతున్నాయి. ఏపీలో కిలో అరటి 50 పైసలు మాత్రమే పలుకుతోందంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ సోమవారం విమర్శలు గుప్పించారు. ఈ విషయంపై ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అయితే వైఎస్ జగన్ ట్వీట్ మీద ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం స్పందించింది. వైఎస్ జగన్ అబద్ధాలు చెప్తున్నారని ఆరోపించింది. డిసెంబర్ రెండో వారం నుంచి అరటి ధరలు పెరుగుతాయని.. రైతులు అపోహలను నమ్మవద్దని సూచించింది.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎప్పుడు ఏ విషయం చర్చనీయాంశమవుతుందో చెప్పడం.. చాలా కష్టం. చిన్న అవకాశం దొరికినా అధికార పార్టీని ఇరుకున పెట్టాలని విపక్షం.. విపక్షానికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ఎదురు దాడి చేయాలని అధికార పక్షం.. ఎప్పటికప్పుడు కొత్త లెక్కలు, ఎత్తులకు పైఎత్తులు వేస్తూ.. రాజకీయ చదరంగాన్ని రసవత్తరంగా మారుస్తుంటాయి . అయితే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో అరటి కాయ లేదా అరటి పండు.. చాలా హాట్ టాపిక్‌గా మారింది. ఈ విషయం మీద విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. అధికార కూటమి వాగ్బాణాలు, విమర్శలు, ప్రతివిమర్శలు సంధించుకుంటున్నాయి.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల సొంత జిల్లాలో పర్యటించారు. పులివెందుల వెళ్లిన వైఎస్ జగన్ అక్కడ అరటి తోటలను పరిశీలించారు. అరటి ధర పతనం గురించి రైతులతో చర్చించారు. తమ హయాంలో అరటికి మంచి గిట్టుబాటు ధర ఉండేదన్న వైఎస్ జగన్.. కూటమి పాలనలో అరటికే కాదు.. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్రంలో డిమాండ్ లేకపోతే ఇతర రాష్ట్రాలకు రైళ్లల్లో రవాణా చేయించిన ఘనత తమ పార్టీ సొంతమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. కానీ ఇప్పటి సీఎం చంద్రబాబు అరటి రైతులను అసలు పట్టించుకోవడమే లేదని మండిపడ్డారు.ఇక సోమవారం రోజున అరటి రైతుల సమస్యపై ఓ ట్వీట్ చేశారు వైఎస్ జగన్..భారతదేశ ప్రజలరా.. ఒక్కసారి ఆంధ్రప్రదేశ్ వైపు చూడండి.. ఇక్కడ ఒక కిలో అరటిపండ్లు కేవలం 50 పైసలు మాత్రమే! ఆంధ్రప్రదేశ్‌లో అరటి రైతులు పడుతున్న కష్టాలు ఇవి. అగ్గిపెట్టెకన్నా, బిస్కెట్ కన్నా చవకగా ఇక్కడ అరటి పండ్లు దొరుకుతున్నాయి. అరటి మాత్రమే కాదు ఉల్లి నుంచి టమోటాల వరకూ.. ఇలా ఏ పంటకూ ఏపీలో గిట్టుబాటు ధర లేదంటూ వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ట్వీట్ చేశారు. రైతులు కష్టాలలో ఉంటే ఉచిత పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలు. పెట్టుబడి సాయం వంటివేవీ లేవని విమర్శించారు. తమ పాలనలో టన్ను అరటి రూ.25000 ఉండేదన్న జగన్.. ఇప్పుడా పరిస్థితి లేదంటూ విమర్శలు చేశారు.అయితే ఏపీలో కిలో అరటి పండ్లు కేవలం 50 పైసలు మాత్రమేనంటూ వైఎస్ జగన్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం స్పందించింది. కిలో అరటిపండ్లు కేవలం 50 పైసలకు మాత్రమే అంటూ వైఎస్ జగన్ చెప్పడం పూర్తిగా సత్యదూరమని ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం తెలిపింది. అక్టోబర్ నెలలో ఈ సీజన్ ప్రారంభం కాగానే అరటి టన్ను రూ.12 వేల నుంచి రూ.14 వేల వరకూ అమ్ముడైందని.. నవంబరు నెల మొదటి వారంలో ఏ గ్రేడు అరటి పండ్లు రూ.7 వేలు, బీ గ్రేడ్ రూ.4 వేలు, సీ గ్రేడ్ రూ.3వేలకు అమ్ముడైనట్లు తెలిపింది. నవంబర్ నెల నాలుగో వారంలో ఏ గ్రేడు అరటి పండ్లు టన్ను రూ.8 వేల నుంచి రూ.10 వేలకు పెరిగాయని.. బీ గ్రేడు రూ.6 వేల నుంచి రూ 8 వేలకు, సీ గ్రేడు రూ. 4 వేల నుంచి రూ.6 వేల వరకు అమ్ముడైనట్లు తెలిపింది.అనంతపురం, సత్యసాయి , కడప, నంద్యాల జిల్లాల్లో 34,000 హెక్టార్లలో అరటి పంట సాగవుతోందని తెలిపింది. కడప, అనంతపురం జిల్లాల నుంచి 700 మెట్రిక్ టన్నుల అరటిని ఉత్తర భారతదేశానికి తరలించి.. అక్కడ విక్రయించినట్లు తెలిపింది. గత వారం రోజులుగా అరటి మెట్రిక్ టన్నుకు రూ 2 వేల నుంచి రూ.4 వేలు పెరిగిందని.. అరటి రైతులకు రవాణా రాయితీ ఇవ్వాల్సిందిగా భారతీయ రైల్వేను కూడా కోరామని వెల్లడించింది. డిసెంబర్ రెండో వారం నుంచి అరటి ధర మరింత పెరిగే అవకాశం ఉందన్న ఏపీ ప్రభుత్వం.. రైతులను నిరాశకు గురిచేసేలా ప్రకటనలు చేయడం సరికాదని సూచించింది.

# ఏపీలో బుల్లెట్ రైళ్లు..

## కర్నూలులో శంకుస్థాపన అడుగులు

కర్నూలు, డిసెంబర్ 3, (లక్ష్యం న్యూస్)

దేశవ్యాప్తంగా బుల్లెట్ రైళ్ల నెట్‌వర్క్‌ను విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది ఆగస్టులో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లకు ప్రాథమిక అనుమతులు మంజూరు చేసింది. హైదరాబాద్- బెంగళూరు కారిడార్‌కు సంబంధించి ఏపీలో ఉన్న 263 కిలోమీటర్ల మార్గంలో పలు చోట్ల మట్టి నమూనాలు సేకరించే పనులు ప్రారంభమైనట్లు సమాచారం. ఈ బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే గంటకు 320 కిలోమీటర్ల వేగంతో కర్నూలు నుంచి బెంగళూరుకు కేవలం గంట 20 నిమిషాల్లో చేరుకోవచ్చు.దేశంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టి మార్పులకు శ్రీకారం చుట్టింది. అంతేకాకుండా ప్రపంచంతో పోటీ పడేలా బుల్లెట్ రైళ్లు తీసుకొస్తోంది. ఇప్పటికే ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో బుల్లెట్ రైళ్ల నెట్‌వర్క్ మరింత విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్- బెంగళూరు కారిడార్లను ప్రకటించింది. ఈ రెండు బుల్లెట్ రైలు ప్రాజెక్టులకు దాదాపు రూ. 5.5 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఈ క్రమంలో హైదరాబాద్- బెంగళూరు బుల్లెట్ ట్రైన్ కారిడార్‌కు సంబంధించి ప్రాథమిక సర్వే పనులు ప్రారంభమయ్యాయి.హైదరాబాద్- బెంగళూరు బుల్లెట్ ట్రైన్ కారిడార్ మొత్తం పొడవు 605 కిలోమీటర్లు. ఇందులో 263 కిలోమీటర్ల మార్గం ఆంధ్రప్రదేశ్‌లో ఉంటుంది. ఉమ్మడి కర్నూలు జిల్లా మీదుగా ఈ మార్గం ఉంది. ఈ కారిడార్‌కు సంబంధించి ప్రాథమిక సర్వే పనులు ప్రారంభమయ్యాయి. బుల్లెట్ రైళ్లు పరుగెత్తడానికి అనువైన ట్రాక్ నిర్మాణం కోసం.. ఏపీలో పలు చోట్ల మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. ఈ సర్వే పూర్తయ్యాక తదుపరి ప్రక్రియ కొనసాగుతుంది. బుల్లెట్ రైలు గరిష్ఠ వేగం గంటకు 350 కిలోమీటర్లు. భద్రతా కారణాల రీత్యా 320 కిలోమీటర్ల వేగంతోనే నడుపుతారు.